మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8

సంచిక : 174 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipe




## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

**కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు**

విశాఖపట్టణం,ఆగస్ట్24 (ప్రజా మంటలు):
బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. జార్ఖండ్ పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ అల్పపీడనం ప్రభావంతో రాగల 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రెండు రోజుల్లో ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. విజయనగరం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, కర్నూలు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, ఉత్తర బంగాళాఖాతంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# 'ఎన్' కన్వెన్షన్ కూల్చివేత



**చెరువులోనే ఎన్ కన్వెన్షన్ నిర్మాణం**

**నిర్మాణానికి జిహెచ్ఎంసి అనుమతి లేదు**

**స్టే ఉన్నట్లు బుకాయిస్తున్నారు**

**ఇంతకాలం మేనేజ్ చేస్తూ వచ్చారు**

**క్రమబద్దీకరణ యత్నాలను అడ్డుకున్న అధికారులు**

**కూల్చివేతపై స్పందించిన హైడ్రా కమిషనలర్**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై హైడ్రా స్పందించింది. చట్ట ప్రకారమే ఎన్ కన్వెన్షన్‌లోని కట్టడాలను కూల్చివేశామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్‌పై ఎలాంటి స్టే లేదని.. హైకోర్టులో స్టే ఇచ్చినట్టుగా చెప్తుంది పూర్తిగా అవాస్తవమన్నారు. ఎఫ్టీఎల్‌లో కట్టడాలు ఉన్నందునే కూల్చి వేయడం జరిగిందన్నారు. చెరువుని పూర్తిగా కబ్జా చేసి నిర్మాణాలు చేశారని.. చట్ట ప్రకారమే హైడ్రా వ్యవహరించి కట్టడాలను కూల్చివేసిందని ఆయన వెల్లడించారు. కట్టడాలను క్రమబద్ధీ కరించు కునేందుకు ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం ప్రయత్నించిందని..


మిగతా 2లో..


## ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస

**ఇప్పటివరకు 17 వేలమంది తీవ్రవాదానికి బలి**

**కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి**



రాయ్‌పుర్,ఆగస్టు 24 (ప్రజా మంటలు):
మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌లో శుక్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2004-14 వ్యవధితో పోలిస్తే 2014-24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.



## వరంగల్ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

**త్వరితగతిన సిద్ధం చేయండి**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తన కార్యాలయ సమావేశ మందిరంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధి పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని విస్తృత పరచడానికి, పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి తగు మాస్టర్ ఎ÷-లాన్ సిద్ధం చేసేందుకు గతంలో సమావేశాలు నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని ఆయన అన్నారు. ఇప్పటి వరకు కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు చేశారు. సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, కుడా వైస్ చైర్మన్, కమిషనర్ అశ్విని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గౌతమ్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, కన్సల్టెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

### పాలిట్రిక్స్

పెట్టుబడుల లొల్లితో
పెత్రేగి స్వయాన,
తవ్వుకున్న గోతిలో
తకదిం 'తక' తందాన!

విమర్శల ధ్యేయంతో
విరుచుకు పడే వింతంబు,
వివక్షాలకు తెలియునిదా
రాజకీయ కుటిలంబు ?

- న్యాలకంటి నారాయణ
9346200066

## ఆక్రమణ కూల్చివేతలకే హైడ్రా ఏర్పాటు



- పదేళ్ల కాలంలో ఆక్రమణలపై దృష్టి పెట్టాం
- ప్రజలు ఆక్రమణల కూల్చివేతలను హర్షిస్తున్నారు
- ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్, (ప్రజా మంటలు):
హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమర్థించారు. గత కొన్నేళ్లుగా రాజధానిలో చెరువులను, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసి అక్రమ నరి÷-మాణాలు చేప్టారని అన్నారు. వీటిని కూల్చేయడం సరైందేనని అంటూ..ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... హైదరాబాద్ నగరం అంటేనే లేక్స్, రాక్స్ అని.. వీటిని కాపాడుకోవాలంటూ


మిగతా 2లో..


## ముందు కాంగ్రెస్ పెద్దల ఇళ్లు కూల్చండి

**తరవాతే సామాన్యుల జోలికి వెళ్లండి: కెటిఆర్**



హైదరాబాద్, (ప్రజా మంటలు):
ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల పరిధిలో అక్రమంగా ఉన్న భవనాలన్నీ కూల్చాల్సిందే.. నేతల భవనాలను కూల్చిన తర్వాత సామాన్యులవి కూల్చాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల దాడులు, పోలీసు నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్ర డీజీపీని కేటీఆర్, సీనియర్ నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తన ఇల్లు బఫర్ జోన్ పరిధిలోని లేదని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెబుతున్నారని ఓ మీడియా ప్రతినిధి కేటీఆర్‌ను ప్రశ్నించగా.. ఆయన ఈ విధంగా బదులిచ్చారు. పొంగులేటికి అంత శ్రమ అవసరం లేదు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలకు సంబంధించి శాటిలైట్ మ్యాప్స్ ఉన్నాయి.


మిగతా 2లో..


## ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై స్టే

**హైకోర్టును ఆశ్రయించిన నటుడు నాగార్జున**



హైదరాబాద్, (ప్రజా మంటలు):
టాలీవుడ్ నటుడు నాగార్జుకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత వ్యవహారంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ స్టే విధించింది. కూల్చివేతలను ఆపేయాలని హైకోర్టు శనివారం నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.


మిగతా 2లో..


## ఆర్టీసీలో త్వరలోనే ఉద్యోగ నియామకాలు

**త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు**

**ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి పొన్నం**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు చేపడుతామని, తర్వలోనే 3035 ఉద్యోగాలను కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్ లో టీజీఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగి మరణిస్తే రూ. కోటి బీమా ఇచ్చేలా ఎంవోయూ చేసుకుంటుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు రానివ్వకుండా, ప్రభుత్వం త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు చేస్తామన్నారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రజలకు అందించడంలో ఆర్టీసీ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత ఆర్టీసీకి పూర్వవైభవం వచ్చిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు ఆర్టీసీని పట్టించుకోలేదన్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం సంపత్ కుటుంబానికి రూ.కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఆ తర్వాత ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను ప్రదానం చేశారు.




### ప్రజా నాడి




## మహిళల పట్ల యధాలాపంగా వ్యాఖ్యలు

**ఇప్పటికే విచారం వ్యక్తం చేస్తూ ప్రకటన**

**మహిళా కమిషన్ ముందు హాజరైన కెటిఆర్**

**రాష్ట్రంలో మహిళల సమస్యలపై కమిషన్‌కు ఫిర్యాదు**

**రాఖీలు కట్టి పెద్ద మనసు చాటుకున్న మహిళా కమిషన్ సభ్యులు**



హైదరాబాద్, (ప్రజా మంటలు):
తాను యధాలాపంగా చేసిన వ్యాఖ్యల పట్ల ఇప్పటికే విచారం వ్యక్తం చేశానని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. మహిళా కమిషన్ ముందు విచారణకు హాజరైన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు కమిషన్ కార్యాలయం వద్దకు వచ్చి రాజకీయం చేశారన్నారు. భారాస మహిళా నేతలపై దాడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించాలని విచారణకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వసతి గృహాల్లో పిల్లల సమస్యలపై ప్రస్తావించినట్లు కేటీఆర్ తెలిపారు. అంతకుముందు విచారణ సందర్భంగా కేటీఆర్‌కు మహిళా కమిషన్ సభ్యులు రాఖీలు కట్టారు. మహిళలపై తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చేందుకు ఈరోజు మహిళ కమిషన్ ముందు కేటీఆర్ హాజరయ్యారు. వివరణ ఇచ్చేందుకని ఆయన వస్తే.. మహిళా కమిషన్ సభ్యులు పోటీలు పడి మరీ రాఖీలు కట్టడం ఒకింత ఆశ్చర్యంగా అనిపించింది. విచారణకు పిలిచి కేటీఆర్‌కు రాఖీ కట్టి సోదర అనుబంధాన్ని మహిళా కమిషన్ సభ్యులు చాటుకున్నారు. అనంతరం ఉచిత బస్సు ప్రయాణ విషయంలో మహిళలపై తాను చేసిన కామెంట్స్ యధాలాపంగా చేసినవేనని కేటీఆర్ వివరణ ఇచ్చారు. మహిళలంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై ఇటీవల జరిగిన దాడులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ కోరారు. నెల 15వ తేదీన తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తల సమావేశం


మిగతా 4లో..

మొదటి పేజీ తరువాయి

## ఆక్రమణ కూల్చివేతలకే హైడ్రా ఏర్పాటు

పర్యావరణవేత్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశారన్నారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని చెప్పుకొచ్చారు. దీన్ని ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. బఫర్ జోన్‌లో కాదు, నేరుగా చెరువులోనే కట్టిన నిర్మాణాలను కూల్చేస్తున్నారన్నారు. సాటిలైట్ ఫోటోల ద్వారా విభజనకు ముందు, విభజన తర్వాత ఈ 10 ఏళ్లలో చెరువులు ఎంత మేర ఆక్రమణకు గురయ్యాయి తెలుసుకుంటున్నామని తెలిపారు. రిమోట్ సెన్సింగ్ సాటిలైట్ ఫోటోలను తీసి, అంతకుముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడతామన్నారు. చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడతున్నామన్నారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### ముందు కాంగ్రెస్ పెద్దల ఇళ్లు కూల్చండి

ఆయన అంత బాధపడాల్సిన అవసరం కూడా లేదు. ఎలా చెరువులు పూడ్చి కట్టారో అవన్నీ కూడా శాటిలైట్ ఇమేజేస్ ఉన్నాయి. చూసుకోండి.. రంగనాథ్ గారితో మాట్లాడుకోమనండి. ఎఫ్‌టీఎల్, బఫర్‌లో ఉన్న నిర్మాణాలను మొదట కూల్చడం ప్రారంభించండి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్, కేవీపీ రామచంద్రరావు, మధుయాష్కీ, గుత్తా సుఖేందర్ రెడ్డి లాంటి నేతల భవనాలను కూల్చేసి ఆ తర్వాత సామాన్యుల భవనాలను కూల్చేయండి అని కేటీఆర్ సూచించారు.

# 'ఎన్' కన్వెన్షన్ కూల్చివేత

ఎన్ కన్వెన్షన్ రిక్వెస్ట్‌ను అధికారులు గతంలోనే తిరస్కరించారని తెలిపారు. ఎన్ కన్వెన్షన్ పైన ఇప్పటికే లోకాయుక్తతో పాటు హైకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. ఎన్ కన్వెన్షన్‌లో పూర్తిగా అన్ని కట్టడాలను నేలమట్టం చేశామని.. ఎన్ కన్వెన్షన్ ప్రస్తుతం జీరోగా మారిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఇదెలా ఉండగా.. తమ్మిడికుంట చెరువు

ఖానామెట్ గ్రామం, మాదాపూర్‌లోని ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఆక్రమణలను జీహెచ్‌ఎంసీ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు తొలగించారని హైడ్రా ఓ ప్రకటనలో పేర్కొంది. తొలగించిన అనేక నిర్మాణాలలో ఎన్– కన్వెన్షన్ కూడా ఒకటని తెలిపింది. 2014లో హెచ్‌ఎండీఏ తమ్మిడికుంట సరస్సు ఎఫ్టీఎల , బఫర్ జోన్‌లకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 2016లో తుది నోటిఫికేషన్ విడుదలైంది. 2014లో ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఎన్ కన్వెన్షన్ హైకోర్టును ఆశ్రయించింది. ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు సంబంధించి చట్టబద్ధమైన పక్రియను అనుసరించాలని హైకోర్టు ఆదేశించింది. దీని ప్రకారం పిటిషనర్ ఎన్ కన్వెన్షన్ సమక్షంలో ఎఫ్టీఎల్ సర్వే నిర్వహించబడింది

ఎన్– కన్వెన్షన్ పై 2017 నుండి కేసు పెండింగ్‌లో ఉంది. ఏ కోర్టు నుండి ఎటువంటి స్టే ఉత్తర్వులు లేవని హైడ్రా తెలిపింది. ఎన్– కన్వెన్షన్ ఎఫ్టీఎల్,బఫర్ జోన్‌లలో నిర్మించిన అనధికారిక నిర్మాణాల ద్వారా సిస్టమ్స్ / ప్రాసెస్‌ను స్పష్టంగా తారుమారు చేస్తోందని..వాణిజ్య కార్యకలాపాలను కొనసాగిస్తోందని హైడ్రా పేర్కొంది. ఇప్పటివరకు జీహెచ్‌ఎంసీ ఎన్–కన్వెన్షన్‌కు ఎటువంటి భవన నిర్మాణ అనుమతిని ఇవ్వలేదని స్పష్టం చేసింది హైడ్రా. ఎన్ కన్వెన్షన్ బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ కింద అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించడానికి ప్రయత్నించింది, కానీ సంబంధిత అధికారులచే తిరస్కరించారని వెల్లడించింది. టాలీవుడ్ స్టార్ హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేత వివాదాస్పదం అవుతోంది. అది పట్టా భూమి అని, అందుకే నిర్మాణం చేపట్టినట్లు నాగార్జున చెబుతున్నారు. కోర్టులో స్టే ఉన్నా, హైడ్రా అధికారులు చట్టవిరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేశారని ఆయన ఆరోపించారు. అయితే అక్కడ భూమిని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను నిర్మించినట్లు హైడ్రా స్పష్టం చేసింది. కూల్చివేతపై కీలక ప్రకటన చేసింది. ఎఫ్టిల్ పరిధిలో ఒక ఎకరం 12 గుంటలు, బఫర్ జోన్‌లో 2 ఎకరాల 18 గుంటల భూమిని ఎన్ కన్వెన్షన్ ఓనర్ ఆక్రమించినట్లు హైడ్రా తెలిపింది. ఎన్ కన్వెన్షన్ నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా స్పందించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. తమ్మిడికుంట చెరువు, ఎఫ్‌టిఎల్, బంఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాం. ఈ రోజు కూల్చిన నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ ఒకటి. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు జరిపారు అని హైడ్రా స్పష్టం చేసింది. తుమ్మిడికుంట, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై 2014లోనే హెచ్‌ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేసింది. 2016లో హెచ్‌ఎండీఏ ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2014లో హెచ్‌ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేశాక ఎన్ కన్వెన్షన్ హైకోర్టును ఆశ్రయించింది. నిబంధనలు ప్రకారం ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధారించమని హైకోర్టు సూచించింది. ఎన్ కన్వెన్షన్ ప్రతినిధుల సమక్షంలోనే ఎఫ్‌టీఎల్ సర్వే చేసి నివేదిక అందించాం. మేమిచ్చిన నివేదికపై ఎన్ కన్వెన్షన్ ప్రతినిధులు మియాపూర్ అదనపు జిల్లా జడ్జి కోర్టును ఆశ్రయించారని హైడ్రా పేర్కొంది. ప్రస్తుతం ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఎలాంటి స్టే ఇవ్వలేదు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ.. ఎన్ కన్వెన్షన్ వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒక ఎకరం 12 గుంటలు, బఫర్ జోన్‌లో 2 ఎకరాల 18 గుంటలను ఎన్ కన్వెన్షన్ ఆక్రమించి నిర్మాణాలు చేపట్టింది. గత ప్రభుత్వంలో ఆక్రమణలను రెగ్యులర్ చేయించుకునేందుకు ఎన్ కన్వెన్షన్ ప్రయత్నించింది.. కానీ అధికారులు తిరస్కరించారు. తమ్మిడికుంట చెరువు ఆక్రమణల వల్ల హైటెక్స్ పరిధిలోని నాలాలు మూసుకుపోయి వరద వస్తుంది. ఆక్రమణల వల్ల తమ్మిడికుంట చెరువు 50 నుంచి 60 శాతం వరకు కూచించుకుపోయిందని హైడ్రా వెల్లడించింది.

## ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై స్టే

గండిపేట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝులిపిస్తోంది. అక్రమ కట్టాలను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలోనే తమ్మిడి చెరువును ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించారని ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వీటిని పరిశీలించిన హైడ్రా.. శనివారం ఉదయాన్నే ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నేలమట్టం చేసింది. అయితే, ఈ అంశంపై ఎన్ కన్వెన్షన్ సెంటర్ భాగస్వామ్య యజమాని అయిన అక్కినేని నాగార్జున తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పట్టా భూమిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మించామని, ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు నాగార్జున. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేతలు చేపట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. 200 మంది పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసి మరీ కూల్చివేశారన్నారు. 2014లో అప్పటి ఇరిగేషన్, జిహెచ్‌ఎంసి అధికారులు బిల్డింగ్‌ని కొలుస్తామని హెచ్చరించారని.. ఎఫ్‌టిఎల్‌లో బిల్డింగ్ ఉందని అప్పటి అధికారులు కూల్చేందుకు వచ్చారని గుర్తు చేశారు. అయితే, 2014లోనే హైకోర్టు ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై స్టే ఆర్డర్ ఇచ్చిందన్నారు. అప్పటికి ఇంకా ఎఫ్‌టిఎల్‌ను నోట్టి÷ చేయలేదు కాబట్టి కూల్చే ముందు నోటీసులు జారీ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు.

# చెరువుల ఆక్రమణలపై గతంలోనే హైకోర్టు తీర్పు

### మళ్లీ నాగార్జునకు స్టే ఎలా ఇస్తారు
### జడ్జిలు దీనిపై పునరాలోచన చేయాలి
### ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై 2014లోనే ఉత్తర్వులు
### కెటిఆర్ హయాంలో అనేక చెరువులు మాయం
### మెదక్ ఎంపి రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, (ప్రజా మంటలు):



పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేటీఆర్ చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని భాజపా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు దుయ్యబట్టారు. ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టాలని హైకోర్టు 2014లోనే ఉత్తర్వులిచ్చిందని, కానీ, పదేళ్లు అధికారంలో ఉన్న భారాస కూలగొట్టలేదని అన్నారు. ఇందుకు దీనిని తొక్కి పెట్టారో కెటిఆర్ చెప్పాలన్నారు. కోర్టు ఆదేశాలను కూడా బేఖాతర్ చేశారని మండిపడ్డారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చెరువులు ఎక్కడెక్కడ కబ్జా చేశారో పదేళ్లు అధికారంలో ఉన్న కేటీఆర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. భారాస, కాంగ్రెస్ నేతలు పరస్పరం తిట్టుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా బృందం కూల్చివేసిన ఘటన ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయ్యింది. మూడున్నర ఎకరాలు తుమ్మడి చెరువును కబ్జా చేసి కన్వెన్షన్‌ను నిర్మించారని అధికారులకు ఫిర్యాదులు రావడంతో రంగంలోకి దిగిన హైడ్రా నేలమట్టం చేసింది. ఈ క్రమంలో హైకోర్టునుఆశ్రయించడంతో నాగార్జునకు ఊరట లభించింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. కూల్చివేతలను ఆపేయాలని హైకోర్టు శనివారం నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులపై బీజేపీ ఎంపీ రఘునందనరావు స్పందించారు. 'గౌరవ న్యాయ మూర్తులకు విజ్ఞప్తి.. లంచ్ మోషన్ అని.. ఆగం ఆగం కేసులు వినకండి. ఒక్క బిల్డింగ్ కూలిపోతే ఏమవుతుంది.. 2007, 2008లో చెరువుల కాపాడాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. చెరువులో నిర్మాణాలు ఉంటే ఎలాంటి నోటిసులు ఇవ్వకుండా కూల్చాలని సుప్రీంకోర్టు చెప్పింది. మళ్ళీ జడ్జీలు స్టే ఇచ్చుడు ఏంది..? పిల్లలు నాలల కొట్టుకోపోతే ఏం చేశారు..?. డీ మార్కు చేసిన అనుమతులు లేకుండా కట్టిన నిర్మాణలను కూల్చివేయాలని హైకోర్టు చెప్పింది. ఒక్కసారి హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత మళ్ళీ హైకోర్టు జడ్జిలు చేయబడమేంటి..?. దయచేసి హైకోర్టు జడ్జిలు కూడా హైదరాబాద్ చెరువుల పరిరక్షణకు సహకరించాలని న్యాయస్థానానికి రఘునందనరావు విజ్ఞప్తి చేశారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు డ్రామాలు రక్తికట్టించేలా మాట్లాడుతున్నారు. 1994కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో మిరాలం చెరువు కబ్జాపై స్పందించారు. 2010 లో ఎఫ్టీఎల్, శిఖంలలో ఎవరు ఏం కట్టినా కూల్చివేయాలని కోర్టు చెప్పింది. 157జీవోను 6 /4 2010లో ప్రభుత్వం తీసుకుని వచ్చింది. 18మందితో లేక్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఇప్పుడు మీరాలం ట్యాంక్ పరిస్థితి ఏంటో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. ఎన్ కన్వెన్షన్‌ను 2014లో కూల్చివేయమని హైకోర్టు ఆదేశించింది. అప్పటి నుంచి ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలి.. ఎన్ కన్వెన్షన్ వెనుక ఉన్న లాలూచీ ఏంటో కేటీఆర్ చెప్పాలి. కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా అధికారులతో కలిపి అధికారుల కమిటీ వేశారు. ముందు కేటీఆర్ జన్వాడా ఫాం హౌస్ కూల్చి వేయండి. కవిత, కేటీఆర్ ఫాం హౌస్‌ను కూల్చేందుకు ఎందుకు భయపడుతున్నారు. హైడ్రా వేసింది మంచి ఉద్దేశ్యంతో అయితే బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కట్టడాలు కూల్చి వేయాలి. కబ్జాలను పాల్పడిన నేతలపై కేసులు పెడితే వారిని ఎందుకు అరెస్టు చేయలేదు. రాజ్ భవన్ రోడ్‌లో నాలాలపై ఆసుపత్రి కట్టారు.. భారీ భవనాలను నిర్మించారు. చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకోని కేటీఆర్‌ను మొదటి ముద్దాయిగా అరెస్టు చేయాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని, ఇందులో ఎవరికీ మినహాయింపు ఉండరాదన్నారు. ఈ విషయంలో చిత్తశుద్ధిని చాటాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చాల్సిందే

### రైతురుణమాఫీ పూర్తిగా అమలు చేయాలి
### భూమాత పోర్టల్‌పై ప్రజల్లో చర్చ పెట్టాలి
### పూర్తిస్థాయి రుణమాఫీ కోసం 29న ధర్నాలు
### మీడియాతో సిపిఎం నేతలు తమ్మినేని, బివి రాఘవులు

హైదరాబాద్, (ప్రజా మంటలు):

ఎక్కడ అక్రమాలు ఉన్నప్పటికీ కూల్చివేయడం మంచి నిర్ణయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెల్లడించారు. హైడ్రాపై సీపీఎం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో శనివారం మీడియాతో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... గతంలో బీఆర్ఎస్ మాదిరి కాకుండా.. ఆక్రమణలు మొత్తం కూల్చివేయాలని చెప్పారు. ఆక్రమణలు చేస్తున్న వారికి అనుమతించిన అధికారులను కూడా శిక్షించాలని చెప్పుకొచ్చారు. భూమాత పోర్టల్‌పై రైతుల్లో చర్చ పెట్టాలని అన్నారు. రుణమాఫీని పక్కదోవ పట్టించటానికి మంత్రులు, సీఎంలు, మాజీ సీఎంలు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తే రూ.31,000 కోట్లు ఖర్చు అవుతుందని కాంగ్రెస్ నాయకులు చెప్పారని తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇప్పుడు రూ. 18,000 కోట్లు రుణమాఫీ చేసి పూర్తిగా రుణమాఫీ అయ్యింది అంటే ఎలా? అని ప్రశ్నించారు. రుణమాఫీకి రేషన్ కార్డు అవసరం లేదని రేవంత్ రెడ్డి నోటిమాట చెప్పారని అన్నారు. కానీ రుణమాఫీ కావాలంటే అధికారులు రేషన్ కార్డు అడుగుతున్నారని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలుఅమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29తేదీన రెవెన్యూ కార్యాలయాల ముందు ధర్నాలు చేస్తున్నామని తమ్మినేని వీరభద్రం తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సీఎం



పర్యటనలు ఉంటే తమ సీపీఎం నేతలను ముందస్తు అరెస్ట్ చేశారని తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలు ఉంటే కూడా ముందస్తు గా సీపీఎం నేతలను అరెస్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కేసీఆర్ అవలంబించిన విధానాలను కాంగ్రెస్ కొనసాగాస్తుందని ఆరోపించారు. రెండు గ్రామాల్లో రుణమాఫీపై స్టడి చేశామని తెలిపారు. 1100 మందికి 300మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని తెలిపారు. కాంగ్రెస్. బీజేపీని వదిలేసి బీఆర్ఎస్ వెంట పడుతుందని తెలిపారు. దీని వల్ల కాంగ్రెస్ నష్ట పోతుందని.. గతంలో కూడా బీఆర్ఎస్ ఇలాగే నష్టపోయిందని తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. బీజేపీ మతతత్వ ఆలోచనలను కొనసాగిస్తుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు తెలిపారు. వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరణ చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారని అన్నారు. వక్ఫ్ బోర్డు చట్టంలో అభ్యంతరకరమైన మార్పులు తీసుకు రావాలని బీజేపీ చూస్తుందని విమర్శలు చేశారు. వక్ఫ్ బోర్డులో ఇతర మతస్తులను కమిటీలో పెట్టాలని చూస్తున్నారని విమర్శలు చేశారు. మతాల మధ్య విభజన తేవాలని బీజేపీ చూస్తోందని ఆరోపణలు చేశారు. ఊబోయే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీజేపీ కుట్రకు పాల్పడుతోందని విమర్శించారు. ఉత్తరాఖండ్‌లో తీసుకువచ్చిన బిల్లు చాలా ఘోరంగా ఉందని అన్నారు. దేశంలో అగ్రిస్ యాక్ట్ అమలు చేయాలని కేంద్రం చూస్తుందని అన్నారు. ఈ యాక్ట్‌తో రైతుల డేటా అంత ప్రైవేట్ కంపెనీల పరం అవుతుందని అన్నారు. నల్ల చట్టాలను పరోక్షంగా అమలు చేయాలని బీజేపీ పనిగట్టుకుందని ధ్వజమెత్తారు. భూమాత పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాన్ని తీసుకువస్తుందని ఆరోపించారు. భూ మాతపై రైతులలో చర్చ పెట్టిన తర్వాత అమలు చేయాలని బీవీ రాఘవులు డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లో హైడ్రా దూకుడు

హైదరాబాద్, (ప్రజా మంటలు):

హైడ్రా అధికారులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ఈ క్రమంలో మాదాపూర్‌లోని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇది అక్రమ కట్టడమని.. చెరువు స్థలంలో నిర్మించారంటూ ఫిర్యాదులు రావడంతో.. తెల్లవారుజామున.. అక్కడకి చేరుకుని... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. నామరూపాలు లేకుండా... నిర్మాణాలను నేలమట్టం చేశారు. నోటీసులను గోడకు అంటించి.. వెంటనే కూల్చివేతలు ప్రారంభించారు. నిర్మాహకులకు కూల్చివేతలను అడ్డుకునే అవకాశం కూడా ఇవ్వలేదని తెలుస్తోంది. ముందస్తుగా నోటీసులు ఇచ్చి ఉంటే.. కోర్టుకు వెళ్లే స్టే తెచ్చుకునే అవకాశం ఉండేది. కానీ.. హైడ్రా అధికారులు ముందస్తు సమాచారం లేకుండా... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. ఎన్ కన్వెన్షన్ సెంటర్..హైదరాబాద్ మాదాపూర్ సమీపంలోని తుమ్మడికుంట ప్రాంతంలో ఉంది. ఇది టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు చెందినది. 2010లో ఎన్.కన్వెన్షన్ సెంటర్ నిర్మించారు. ఈ ఎన్.కన్వెన్షన్ తుమ్మిడి చెరువును ఆనుకునే ఉంటుంది. తుమ్మిడి చెరువు స్థలాన్ని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. చెరువుకు సంబంధించిన మూడు ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించారు. ఇందులో రెండు ఎకరాలు బఫర్ జోన్ ఉండగా... మరో 1.12 ఎకరాలు ఫుల్ ట్యాంక్ లెవల్ చెరువు శిఖం కిందకు వస్తుంది. దీంతో పలు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో తోణ చర్యలు తీసుకున్న హైడ్రా వెంటనే కూల్చివేతలకు ఆదేశం ఇచ్చింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై సినీ హీరో నాగార్జున స్పందించారు. హైకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. అధికారులు చట్టవిరుద్ధంగా చేసిన చర్యలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఉదయం కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై కోర్టు స్టే ఇచ్చిందని తెలియజేశారు. కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదని, తప్పుడు సమాచారంతో చట్ట విరుద్ధంగా కూల్చివేశారని మండిపడ్డారు. తాను చట్టాన్ని గౌరవించే పౌరుడినని, కోర్టు తనకు వ్యతిరేకంగా తీర్పు ఇస్తే తానే కూల్చివేతను నిర్వహించేవాడినని, తాజా పరిణామాలతో ప్రజలకు తప్పుడు సంకేతం వెళ్లే అవకాశం ఉందన్నారు. దీంతో తాము అక్రమాలకు పాల్పడ్డామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని నాగార్జున తన బాధను వ్యక్తం చేశారు. మాది పట్టాభూమి అని, ఒక్క అంగుళం కూడా ఆక్రమించలేదని, ప్రైవేటు స్థలంలోనే భవనం నిర్మించామని చెప్పారు. మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ ను హైడ్రా అధికారులు కూల్చివేసిన ఘటనపై ఆయన వివరణ ఇచ్చుకున్నారు. హైడ్రా చట్టవిరుద్ధంగా వ్యవహరించిందంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. స్టే ఆర్డర్‌లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించి కూల్చివేతలు చేపట్టడం బాధాకరమని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించేలా తాము

### చెరువు శిఖంలో కట్టిన ఎన్ కన్వెన్ష్ కూల్చివేత
### అది పట్టాభూమి అంటూ నటుడు నాగార్జున వాదన
### కోర్టుకు వెళతామని ప్రకటన...ఆక్రమదారుడిని కాదని వెల్లడి




ఎటువంటి చర్యలు చేపట్టలేదని, కొన్ని వాస్తవాలను తెలిపేందుకు ఈ ప్రకటన చేసినట్లు వెల్లడించారు. ఆ భూమి పట్టా భూమి. ఒక్క అంగుళం ట్యాంక్ ప్లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదు. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిది. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేసింది. స్పష్టంగా చెప్పాలంటే, కూల్చివేత తప్పుడు సమాచారంతో లేదా చట్ట విరుద్ధంగా జరిగింది. అధికారులు చేసిన ఈ చట్ట విరుద్ధ చర్యలకు వ్యతిరేకంగా మేం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. అక్కడ మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని నాగార్జున పేర్కొన్నారు.

# ఉద్యోగుల సామాజిక భద్రతకు నిర్ణయం

## యూనిఫైడ్ పెన్షన్ పథకాన్ని ఆమోదించిన కేబినేట్

న్యూఢిల్లీ,ఆగస్ట్24 (ప్రజా మంటలు): కేంద్ర కేబినెట్ మూడు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. బయో ఈ-3 విధానంతోపాటు విజ్ఞాన్ ధార పథకం, 11, 12వ తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కల్పనకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరాలు వెల్లడించారు. ఉద్యోగుల సామాజిక భద్రత కోసం కేంద్రం యూనిఫైడ్ పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. సుమారు 23 లక్షల మంది ఉద్యోగులు లబ్ధి పొందుతారన్నారు. దీని కోసం రూ.10,579 కోట్ల వ్యయం అవుతుందన్నారు. పారిశ్రామిక, ఐటీ విప్లవాల మాదిరిగా త్వరలో బయో విప్లవం రాబోతోందని చెప్పారు. బయో టెక్నాలజీ, బయో సైన్స్ రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలున్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్రమంత్రి మండలి సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించి మూడు పథకాలకు ఆమోదం తెలిపిన మంత్రిమండలి వీటిని విజ్ఞాన ధార పథకంలో విలీనం చేసింది. ఈ పథకం కోసం 2021-22 నుంచి 2025-26 వరకు 15వ్గ ÷నాన్స్ కమిషన్ కాలానికి రూ.10,579 కోట్లను కేటాయించారు. ఈ పథకంలో సైన్స్ అండ్ టెక్నాలజీలో మానవ సామర్థ్యం పెంపు, పరిశోధనలు, అభివృద్ధి, నూతన




ఆవిష్కరణలు, సాంకేతికత అభివృద్ధి, విస్తరణపై ప్రత్యేక దృష్టి కేంద్రకరించనున్నారు. అలాగే కేంద్రమంత్రి మండలి కొత్త పెన్షన్ పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకంలో 25 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు లబ్ధిపొందనున్నారు.

# జువైనల్ హోమ్ బాలకపై అత్యాచారం

## ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

తిరుపతి,ఆగస్ట్24 (ప్రజా మంటలు):

ఇటీవలే కోల్‌కోతాలో జరిగిన అత్యాచార, హత్య సంఘటన మరువకముందే ఏపీలో మరో దారుణం చోటు చేసుకుంది.. తిరుపతిలోని ఓ జువైనల్ హోంలో 14ఏళ్ళ బాలికపై అత్యాచార ఘటన కలకలం రేపింది. తిరుపతి పరిసర ప్రాంతంలోని జువైనల్ హోమ్ నందు ఓ బాలిక ఉంటోంది. అయితే ఈ బాలిక స్థానికంగా ఉన్న నెహ్రూ మున్సిపల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. కాగా ఈ మధ్యకాలంలో రిషి అనే ఓ యువకుడు బాలిక రాకపోకలను గమనిస్తూ ఆమెపై కన్నేశాడు. ఈ క్రమంలో బాలిక ఒంటరిగా ఉన్న సమయంలో ఆమెపై దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. అలాగే ఈ విషయం గురించి ఎవరికైనా చెబితే తనని హత్య చేస్తానని బెదిరించాడు. దీంతో బాలిక కిక్కురుమనకుండా ఉండిపోయింది. కానీ బాలిక ప్రవర్తనలో మార్పు గమనించిన కొందరు తోటి విద్యార్థులు ఏమైందని బాలికను అడగ్గా అసలు నిజం చెప్పింది. దీంతో విద్యార్థులు జువైనల్ సూపర్నెంట్ నయోమికి తెలియ జేశారు. అయితే నయోమి ఈ విషయం బయటికిపొక్కితే ఉద్యోగానికి ముప్పు వస్తుందని భావించి పై అధికారులకి తెలియకుండా దాచే ప్రయత్నం చేసింది. కానీ జువైనల్ హోమ్ లో వైద్య చికిత్సలు నిర్వహించే డాక్టర్ ద్వారా ఈ విషయం బయటికి తెలియడంతో అధికారులు నయోమి పై మండిపడ్డారు. అలాగే మైనర్ బాలికపై ఇంతటి దారుణానికి ఒడిగట్టిన యువకుడిపై పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి కటకటాల్లోకి నెట్టాలని ఆదేశాలు జారీ చేసారు.

# పుణె సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్

## ప్రమాదం నుంచి బయటపడ్డ ముగ్గరు

పుణె,ఆగస్ట్24 (ప్రజా మంటలు): మహారాష్ట్రలో ప్రమాదం చోటుచేసుకుంది. పుణె లోని పౌద్ సమీపంలో ఓ ప్రైవేటు హెలికాప్టర్ కూలిపోయింది. ముంబయి నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సమయంలో హెలికాప్టర్‌లో నలుగురు ప్రయాణికులున్నట్లు పుణె రూరల్ ఎస్పీ పంకజ్ దేశ్‌ముఖ్ వెల్లడించారు. అదృష్టవశాత్తూ వీరంతా ప్రాణాలతో బయటపడ్డారు. వీరిలో కెప్టెన్ తీవ్రంగా గాయపడగా ఆయనను ఆసుపత్రికి తరలించారు. మిగతా ముగ్గరు సురక్షితంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదం జరిగిన హెలికాప్టర్ గ్లోబల్ వెక్ట్రా కంపెనీకి చెందినదిగా తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. శనివారం ఉదయం నుంచి పుణెలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

# సంస్కారం కావాలంటే గాంధీభవన్‌కు రండి

## కెసిఆర్ కుటుంబం సంస్కారహీనమైంది

### కాంగ్రెస్ మహిళా ఫైనాన్స్ చైర్‌పర్సన్ శోభారాణి

హైదరాబాద్,ఆగస్ట్24 (ప్రజా మంటలు):

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ మహిళా ఫైనాన్స్ చైర్‌పర్సన్ శోభారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో సంస్కారం లేని కుటుంబం కేసీఆర్ కుటుంబమని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంస్కార హీనుడంటూ వ్యాఖ్యలు చేశారు. సంస్కారం కావాలంటే గాంధీ భవన్ కొస్తే తాము నేర్పిస్తామన్నారు. పదేండ్లలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసీఆర్‌దే అని అన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తే ఓర్చుకోలేకపోతున్నారని.. అందుకే మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడారని.. దాని పర్యవసానమే ఈరోజు మహిళా కమిషన్ ముందు కేటీఆర్ హాజరయ్యారన్నారు. మహిళలకు గౌవరవం దక్కాలంటే అది కాంగ్రెస్‌లోనే దక్కుతుందని తెలిపారు. మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రధాని అయ్యే అవకాశం ఉన్న వదులుకున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని శోభారాణి పేర్కొన్నారు.



# ఉద్దేశపూర్వకంగానే తనపై కేసులు

## అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టలేదు

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్24 (ప్రజా మంటలు): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి కేసులు పెడుతోందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే తనను, అనురాగ్ యూనివర్సిటీ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన మండిపడ్డారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎంత కక్షపూరితంగా వ్యవహరించినా తాను మాత్రం చట్ట ప్రకారమే నడుచుకుంటానని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..' అనురాగ్ యూనివర్సిటీ నిర్మాణానికి చట్ట ప్రకారం అన్నీ అనుమతులు తెచ్చుకున్నా. ఆగస్టు 22, ఇరిగేషన్ ఇంజినీర్ మా విశ్వవిద్యాలయాన్ని పరిశీలించారు. మరుసటి రోజు గాయత్రి ట్రస్ట్, అనురాగ్ సంస్థలు నాదం చెరువు బఫర్ జోన్‌లో ఉన్నాయంటూ ఫిర్యాదు చేశారు. పోలీసులు మమ్మల్ని కనీస సమాచారం అడగకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గాయత్రి ట్రస్ట్, అనురాగ్ సంస్థలు గత 25ఏళ్లల్లో అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టలేదు. గతంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కలిసి పరిశీలించి ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో లేవంటూ ఎన్‌వోసీ ఇచ్చారు. 2018లో అప్పటి మేడ్చల్ కలెక్టర్ జిల్లాస్థాయి కమిటీ వేసి పరిశీలించిన తర్వాతే



ఎన్‌వోసీ ఇచ్చారు. ఇరిగేషన్, రెవెన్యూ, ఫైర్ డిపార్ట్‌మెంట్, ఎయిర్‌పోర్ట్ అథారిటీలు అన్నీ ఎన్‌వోసీలు ఇచ్చాయి. అప్పటి హెచ్ఎండీఏ కమిషనర్ అన్ని శాఖల అనుమతులు పరిశీలించిన తర్వాతే భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం నాపై, నా సంస్థలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. జనగామలో వ్యక్తిగతంగా నాపై నాలుగు కేసులు, హైదరాబాద్ లో రెండు కేసులు పెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అనురాగ్ యూనివర్సిటీపై అన్ని శాఖలతో నిత్యం సోదాలు చేయిస్తున్నారు. ఏమీ దొరక్కపోవడంతో 2017లో అనుమతులు ఇచ్చిన ఇరిగేషన్ అధికారులపై ఒత్తిడి తెచ్చి నాపై మరో కేసు నమోదు చేయించారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎంత వేధించినా చట్ట పరిధిలో న్యాయం కోసం పోరాటం చేస్తా' అని చెప్పారు.

# పూర్తిస్థాయిలో 2లక్షలు మాఫీ చేయాలి

## ఆర్మూర్‌లో రైతుల మహాధర్నా

నిజామాబాద్,ఆగస్ట్24 (ప్రజా మంటలు): ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణాలు మాఫీచేయాలని డిమాండ్ చేస్తూ ఇందూరు రైతాంగం పోరుబాట పట్టింది. ఇచ్చిన మాట ప్రకారం ఆంక్షలు లేకుండా రుణాలు మాఫీ చేయాలంటూ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నారు. రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మామిడిపల్లి రోడ్డుపై బైఠాయించారు. ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ మాఫీచేయాలని డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే ఎకరానికి రూ.7500 చొప్పున రైతు భరోసా నిధులు విడుదల చేయాలన్నారు. రైతు జేఏసీ నిర్వహిస్తున్న ధర్నాకు బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. కాగా, మహాధర్నా నేపథ్యంలో ఆర్మూర్ పట్టణంలో పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. బీఆర్ఎస్‌తోపాటు విపక్షాలకు నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. రైతులు మామిడిపల్లికి రాకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. రైతులు రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నెల 25 వరకు ఆర్మూర్, బాల్కొండ సెగ్మెంట్లలో ఆంక్షలు విధించారు. ఆర్మూర్ ధర్నాకు భారీగా రైతులు సతరలివచ్చారు.



బిఆర్ఎస్ నేతలు జీవన్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, వేముల ప్రశాంత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ప్రజలకు ఆశలు చూపి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, రైతుబంధు డబ్బులనే రుణమాఫీకి వాడారని, అయినా సంపూర్ణంగా మాఫీ చేయలేదని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు రైతులంతా బ్యాంకులకు వెళ్లి రుణాలు తీసుకోవాలని, అందరికీ మాఫీ చేస్తామని చెప్పి.. ఇప్పుడేమో నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.రైతుధర్నాలో పాల్గొని ఆయన మాట్లాడారు. అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన రేవంత్ సర్కారుకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. రైతు రుణమాఫీకి ఏడున్నర వేలు కోట్లు మాత్రమే విడుదలయ్యాయని, అవి కూడా రైతుబంధు డబ్బులేనని తెలిపారు. రుణమాఫీ విషయంలో సీఎం సంపూర్ణంగా చేశామని చెబితే, ఒక మంత్రి ఏడున్నర వేల కోట్లు అయ్యాయని చెప్పడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.



# సెజ్ ప్రమాద బాధితులకు వైసిపి ఆర్థిక సాయం

## ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడి

విశాఖపట్నం,ఆగస్ట్24(ప్రజా మంటలు): అచ్యుతాపురం సెజ్ ప్రమాద బాధితుల కోసం వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేయనున్నట్లు ఎమ్మెల్సీ తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకు పార్టీ తరపున ఐదు లక్షలు ఇస్తున్నామని.. గాయపడిన వారికి లక్ష రూపాయలు సహాయం ఇవ్వాలని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఎసెన్షియ ఫార్మా ప్రమాదంపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాధితులను పరామర్శించారని తెలిపారు. యజమాని రావడంలేదని, చెప్పారు కాబట్టి ప్రజల తరపున జగన్మోహన్ రెడ్డి అలా మాట్లాడారన్నారు. యాజమాన్యం సహకరించ లేదంటే ప్రభుత్వం అసమర్థతగా భావిం చాలంటారా..ప్రమాదాలు జరగకుండా ఏం చేయాలి.. ఎలా అరికట్టాలని ప్రభుత్వాలు ఆలోచన చేయాలన్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన, మాటలు పక్కన పెట్టి ఏవేవో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోఉన్న నాయకులు బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు. నేను పరిశ్రమల శాఖ మినిస్టర్‌గా ఉన్నప్పుడే ఫార్మాసిటీ ఏర్పాటు చేశాం... సేఫ్టీ ఆడిట్ చేయలేదంటున్నారు. ఇప్పుడున్న సీఎస్ ఏ కదా గతంలో ఉన్న అధికారి.. చెప్పమనండి. జగన్మోహన్ రెడ్డి మాట్లాడినవి పక్కన పెట్టి



ఏవేవో మాట్లాడుతున్నారు. ప్రభుత్వంలో ఉన్న నాయకులు బాధ్యతాయుతంగా మాట్లాడాలి. జరిగిన ఘటనపైన ఎమ్మెల్యేలు గాని, మంత్రులు గాని వారి కుటుంబాలకి ఎప్పుడైనా చెప్పారా. ఎల్జి పాలిమర్స్ ఘటనపై, మంత్రులందరూ స్పందించారు పరామర్శించారు. గత ఐదు సంవత్సరాలుగా ఏం చేయలేదని విమర్శలు చేస్తున్నారు. బాధ్యతగా గుర్తెరిగి వ్యవహరించాలి అప్పుడు విమర్శలు చేయాలి. కేజీహెచ్‌కు వెళ్లి డిమాండ్ చేసిన తర్వాతనే ముఖ్యమంత్రి వచ్చారు. జిల్లా యంత్రాంగం మృతుల కుటుంబాల పట్ల సరిగా వ్యవహరించలేదు. పాలిమర్స్ ఘటనలో ప్రభుత్వం ముందు రూ.30 కోట్లు ఇచ్చి తర్వాత యాజమాన్యం నుంచి రికవరీ చేశారు. ఘటన పైన నిజాయితీ పరంగా, ఎంక్వయిరీ చేయాలి. బాధ్యులపైన చర్యలు తీసుకోవాలని కోరాం. విమర్శలు ఆపండి బయట ప్రజల అసహ్యించుకుంటున్నారు. కూన ప్రసాద్ అనే వ్యక్తిపై దాడి చేసి చంపారు. దయచేసి హత్యా రాజకీయాలు ఆపండి' అంటూ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు చేశారు.

# ఉద్రిక్తంగా చలో ఆర్మూర్ భారీగా తరలివచ్చిన రైతులు

నిజామాబాద్,ఆగస్ట్24 (ప్రజా మంటలు): రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ.. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో రైతు ఐకాస ఆధ్వర్యంలో 'ఛలో ఆర్మూర్' కార్యక్రమం నిర్వహించారు. రైతు ఐకాస కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మామిడిపల్లి రోడ్డుపై బైఠాయించారు. ధర్నాకు బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. తక్షణమే ఎకరానికి రూ.7500 చొప్పున రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహాధర్నా నేపథ్యంలో ఆర్మూర్ పట్టణంలో పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ధర్నా చేసేందుకు రైతులను అనుమతించలేదు. పరిష్మన్? లేకుండా రోడ్డుపై ధర్నా చేస్తే చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. రైతులు మామిడిపల్లికి రాకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. రేపటి వరకు ఆర్మూర్, బాల్కొండ సెగ్మెంట్లలో పోలీసులు ఆంక్షలు విధించారు. రైతులందరూ పంక్షన్ హాల్?లో సమావేశమయ్యారు. అనంతరం పోలీసులు ధర్నా చేసేందుకు అనుమతి ఇచ్చారు.

# ఈతకు వెళ్లిన ముగ్గరు విద్యార్థుల గల్లంతు



ఒంగోలు,ఆగస్ట్24 (ప్రజా మంటలు):

ఏపీలోని ప్రకాశం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు గల్లంతయ్యారు. దర్శి మండలం కొత్తపల్లిలో నివాసముంటున్న ముగ్గురు విద్యార్థులు శనివారం సాగర్ ప్రధాన కాలువలో ఈతకు దిగి గల్లంతయ్యారు. స్థానికులకు సమాచారం అందడంతో కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపులో ఒకరి మృతదేహం లభ్యం కాగా మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని బోరున రోదించారు. ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# సెజ్ ప్రమాదంపై జగన్ రాజకీయాలు

## మండిపడ్డ మంత్రి సుభాస్

అంబేద్కర్ కోనసీమ,ఆగస్ట్24(ప్రజా మంటలు): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. అచ్యుతాపురం ప్రమాద ఘటనకు సంబంధించి జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా జగన్‌పై కార్మిక శాఖ మంత్రి సుభాష్ మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... అచ్యుతాపురం సెజ్‌లో ఫార్మా ప్రమాదం ఘటనను మాజీ సీఎం జగన్ రాజకీయం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్‌కు ఏనాడు కార్మికుల సంక్షేమం పట్టలేదని అన్నారు. అసలు కార్మికుల ప్రాణాలపై ఏ మాత్రం బాధ్యత లేకుండా వ్యవహరించిందన్నారు. గత వైసీపీ పాలనలో పారిశ్రామిక ప్రమాదాల్లో కార్మికులు మరణించినప్పుడు సీఎం హోదాలో జగన్ ఏ రోజు తక్షణం పరామర్శకు రాలేదని గుర్తుచేశారు. భవనిర్మాణ కార్మికులను జగన్ వేధించారని.. వారి నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. అలాంటి జగన్ ఇప్పుడు కార్మికుల బాగోగుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందంటూ మంత్రి సుభాష్ వ్యాఖ్యలు చేశారు.. అలాగే జగన్‌పై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అచ్యుతాపురం ఘటనపై మాజీ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మాట్లాడుతూ మంత్రులు స్పాట్‌కు వెళ్ళలేదని.. ప్రభుత్వం తీరు బాలేదని అనడం చూస్తే అయన మానసికస్థితి అర్థమవుతోందన్నారు. గతంలో సేఫ్టీ ఆడిట్ జరగలేదని అందుకే ప్రమాదానికి కారణమని చెప్పుకొచ్చారు. జగన్మోహన్ రెడ్డి శవ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. శవ రాజకీయాల మీద పుట్టి... హత్య రాజకీయాల మీద పెరిగారన్నారు. జగన్మోహన్ రెడ్డి హావభావాలు చూస్తే, ఎలా ఉన్నాయో ప్రజలందరూ చూశారన్నారు. బాధితులతో నవ్వుతూ మాట్లాడడం విచిత్రంగా ఉందన్నారు. జగన్ ఇప్పటికైనా బాధిత కుటుంబాల పట్ల వారికి రక్షణగా ఉండాలన్నారు. జగన్మోహన్ రెడ్డి బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేతగా వ్యవహరించాలని కోరుతున్నామన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫండ్స్‌ను కూడా డైవర్ట్ చేశారన్నారు. టీడీపీ ఎప్పుడు బాధితుల పక్షాన అండగా ఉంటుందని పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# టీడీఆర్ బాండ్ల అక్రమాలపై ప్రభుత్వం దృష్టి

## కుంభకోణంపై విచారణకు రంగంలోకి సీఐడీ

తిరుపతి,ఆగస్ట్24 (ప్రజా మంటలు): అభివృద్ధి పేరుతో ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో జరిగిన టీడీఆర్ బాండ్ల అక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. తిరుపతి నగరపాలక సంస్థలో జరిగిన ఈ కుంభకోణంపై విచారణకు సీఐడీ రంగంలోకి దిగింది. సీఐడీ అధికారులు



శనివారం పట్టణ ప్రణాళిక విభాగంలో దస్త్రాలను పరిశీలించారు. మాస్టర్ ఎ÷-లాన్ పేరుతో అవినీతికి తెరలేపిన వైకాపా నేతలు.. రూ.వేల కోట్లు దోచుకున్నారని ఆరోపణలున్నాయి. అధికారులు దాదాపు రూ.2,500కోట్ల మేర టీడీఆర్ బాండ్లు జారీ చేశారు. టీడీఆర్ బాండ్ల మాటున సాగిన అక్రమాలపై విచారణ నిర్వహించాలన్న తెదేపా నేత రవినాయుడు ఫిర్యాదుతో సీఐడీ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది.

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# నిర్దుష్ట ప్రదేశాల్లోనే గణెళిశ్ మండపాలు

- స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు
- వివరాలను పోలీసు శాఖకు అందచేయాలి
- కోర్టు ఆదేశాల మేరకు నడుచుకోవాలి
- గణెళిశ్ ఉత్సవాల సమన్వయ సమితి సమావేశంలో సిపి

హైదరాబాద్,ఆగస్ట్24 (ప్రజామంటలు): వచ్చే నెల సెప్టెంబర్ 7వ తేదీ నుండి దేశ వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభంకానున్నాయి. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగాపెద్ద ఎత్తున గణెళిష్ ఉత్సవాలు జరగనున్నాయి. ఇప్పటికే విగ్రహాల తయారీ పూర్తయి అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. మరోవైపు వినాయక మండపాల ఏర్పాటు సైతం స్టార్ట్ అయ్యింది. వినాయక చవితికి మరో రెండు వారాల సమయం మాత్రమే ఉంటడంతో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి శనివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు సంబంధిత అధికారులతో పాటు భాగ్యనగర్ గణెళిష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్ గణెళిష్ ఉత్సవ సమితి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. నిర్దిష్ట ప్రదేశాల్లోనే గణెళిషుడి మండపాలు ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా చూడాలని నిర్వహకులకు సూచించారు. మండపం ఏర్పాటుతో పాటు నిమజ్జనం వేళ కోర్టు ఆదేశాలు పాటించాలని చెప్పారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జనానికి తగిన సంఖ్యలో క్రేన్లు ఏర్పాటు చేయాలని, రోడ్ల మరమ్మతు పనులు, లైట్ల ఏర్పాటు, విద్యుదాఘాత నివారణ చర్యలు చేపట్టాలని.. భారీ వాహనాలు సులువుగా వెళ్లేందుకు చెట్లు కత్తిరించడం వంటి పనులు చేపట్టాలని సంబంధిత శాఖలకు సూచించారు. ఇంటిమేషన్ ఫారమ్‌లను సక్రమంగా పూరించాలని ఉత్సవ సమితిలకు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పకడ్బందీ ప్రణాళికతో వినాయక ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు. భాగ్యనగర్ గణెళిష్ ఉత్సవ సమితి సభ్యులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో గణెళిష్ ఉత్సవ సమితి , ఖైరతాబాద్ గణెళిష్ సమితి ప్రతినిధులు పండుగకు సంబంధించిన గుంతలు, నిర్దిష్ట ప్రదేశాలలో తగినంత వెలుతురు ఆవశ్యకత, మండపం నిర్వాహకులకు వాహనాల లభ్యత, రాత్రి నిమజ్జన సమయంలో ఆహారం , నీటి ఏర్పాట్లు తదితర



సమస్యలను లేవనెత్తారు. మెటీరియల్ , సిబ్బంది, తగిన సంఖ్యలో క్రేన్లు, రోడ్ల మరమ్మతు పనులు, లైట్ల ఏర్పాటు, విద్యుదాఘాత నివారణ చర్యలు, ఏనుగులు , ఇతర భారీ వాహనాలు , చెట్లకు అవసరమైన వనరులను కేటాయించాలని చేసిన అభ్యర్థనలకు సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు. కోర్టు ఆదేశాలను పాటించాలని నిర్వాహకులను కమిషనర్ కోరారు , ఉత్సవ సమితిలు ఇంటిమేషన్ ఫారమ్‌లను సక్రమంగా నింపాలని విజ్ఞప్తి చేశారు , గణెళిష్ ఉత్సవాలకు ఎటువంటి ఇబ్బంది లేదా అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తుందని హామీ ఇచ్చారు. ఉత్సవాల సమయంలో భక్తులకు , ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడానికి , 2024 గణెళిష్ ఉత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి వివిధ శాఖల నుండి సహకారాన్ని కోరింది.

## మహిళల పట్ల యధాలాపంగా వ్యాఖ్యలు

జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంలో మంత్రి సీతక్క ఆర్టీసీ ఉచిత ప్రయాణంపై కొంతమంది చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్, రికార్డింగ్ డాన్సులు చేసినా తాము ఏమంటామని అంటూ వ్యంగ్యంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున రచ్చ జరిగింది. హిళలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. మహిళల గురించి వివాదాస్పద కామెంట్స్ చేశారని మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించి నోటీస్ ఇచ్చింది. ఈ క్రమంలోనే ఇవాళ కేటీఆర్ మహిళ కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. అయితే ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే ఆయన క్షమాపణ చెప్పారు. యధాలాపంగా అన్నవే తప్పా మహిళలను అవమానించే ఉద్దేశం తనకు లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## చెరువుల బఫర్ జోన్లో అనురాగ్ యూనివర్సటీ నిర్మాణం

**జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లాపై కేసు నమోదు**

హైదరాబాద్,ఆగస్ట్24 (ప్రజామంటలు): జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కేసు నమోదు అయ్యింది. చెరువుల బఫర్ జోన్లో అనురాగ్ యూనివర్సటీ నిర్మించారని ఫిర్యాదు చేశారు ఇరిగేషన్ అధికారులు. మేడ్చల్ జిల్లాలోని వెంకటాపురం, నాదం చెరువుల బఫర్ జోన్లలో అనురాగ్ యూనివర్సటీ నిర్మించారని పోచారం ఐటీ కారిడార్ పీఎస్ లో కంప్లైంట్ ఇచ్చారు. ఇరిగేషన్ శాఖ అధికారుల ఫిర్యాదుతో ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝులిపిస్తోంది. ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ పరిధిలో రూల్స్ కు విరుద్ధంగా మాదాపూర్ లో నాగార్జున ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను హైడ్రా కూల్చివేసిన సంగతి తెలిసిందే.

## ఎన్ కన్వెన్షన్ తరహాలో ముగ్గురు మంత్రుల ఆక్రమణలు

**వాటిని కూడా కూల్చేస్తేనే ప్రజలు హర్షిస్తారు: కెఎ పాల్**

హైదరాబాద్,ఆగస్ట్24 (ప్రజామంటలు): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ కట్టడాల కూల్చివేత, ప్రభుత్త ఆస్తుల పరిరక్షణెళి ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా దూకుడు ప్రదర్శిస్తోంది. అక్రమ కట్టడాలు, కబ్జాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చిన వెంటనే విచారణ చేసి రంగంలోకి దిగుతోంది. దీంతో భూకబ్జాదారులు హైడ్రా పేరు చెబితేనే వణిపోతున్నారు. ఈ క్రమంలో హైడ్రా పని తీరుపై ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ స్పందించారు. ఎన్ కన్వెన్షన్ తరహాలో ముగ్గురు మంత్రుల ఆక్రమణలు జరిపి నిర్మాణాలు చేపట్టారని, వాటిని కూడా కూల్చేయాలని పాల్ అన్నారు. మంచినీటి సరస్సులు, చెరువులను రక్షించేందుకు హైడ్రా ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన కూల్చివేతలను స్వాగతిస్తూనే...పారదర్శకంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చిన తరహాలోనే.. ఎంతటి వారినైనా వదలకుండా అక్రమ కట్టడాలను నేలమట్టం చేయాలన్నారు. తన, మన బేధం లేకుండా చెరువులను రక్షించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతున్న ముగ్గురు మంత్రులు కూడా ఎన్ కన్వెన్షన్ తరహాలోనే చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని.. వారివి కూడా కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు ప్రభుత్వానికి నెల రోజులు టైం ఇస్తున్నామని కూల్చివేతలు జరపకపోతే తానే స్వయంగా హైకోర్టును ఆశ్రయించి కూల్చివేతలు జరిగేలా చూస్తారని కీలక వ్యాఖ్యలు చేశారు.

# పదునెక్కుతున్న హైడ్రా కోరలు !

హైడ్రాకు అభినందనలు..ఆక్రమణ కూల్చివేతలు అభినందనీయం. హైదరాబాద్ రూపురేఖలు మార్చి, అక్రమంగా చెరువులు ఆక్రమించిన వారిని ఊచలు లెక్కపెట్టేలా చేయాలి. కేవలం ఆక్రమణలు కూల్చడం కాదు...ఆక్రమించిన వారికి జరిమానాలు వేయాలి. ఈ క్రమంలో మైడ్రా కూల్చివేతలపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే సినిమా హీరోలంటే చట్టానికి అతీతులమని అనుకుంటారు. డబ్బులు, పలుకుబడి ఉండడంతో ఏదైనా చేయొచ్చని భావిస్తుంటారు. అనేకమంది హీరోలు, సినిమా వాళ్లు అలాగే చేస్తూ వస్తున్నారు. డ్రగ్స్ విషయంలో అనేకమందికి సంబంధాలు ఉన్నట్లుగా బయట పడుతూనే ఉంది. కానీ ఇటీవలే ఉక్కుపాదం మోపడంతో మెల్లగా అక్రమాలు బయటపడుతున్నారు. అలాగే భూ ఆక్రమణల విషయంలోనూ గతంలోనే ఆరోపణలు వచ్చినా..గత కెసిఆర్ ప్రభుత్వ కక్కుర్తి కారణంగా అంతా సేఫ్‌గా ఉన్నారు. ఇందులో నటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూడా ఉంది. అయితే అప్పట్లో నాగార్జున కెసిఆర్‌ను కలవడంతో ఆ వ్యవహారం అప్పటితో ఆగిపోయింది. ఇదంతా ఎలా జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. కెసిఆర్ తీరుపైనా విమర్శలు వచ్చాయి. ఆ తరవాత నాగార్జుల సైలెంట్ అయ్యారు. కెసిఆర్ హయాంలో అక్రమ కట్టడాల కూల్చివేత అన్నది కేవలం బెదరింపులకే అని తేలిపో యింది. అలాగే రామోజీ ఫిల్మ్ సిటీని వెయ్యి నాగళ్లతో దున్నిస్తానని ఆనాడు కెసిఆర్ సవాల్ చేశారు. అధికారంలోకి వచ్చాక....రామోజీ నేరుగా సచివాలయానికి వచ్చారు. కెసిఆర్‌ను కలిశారు... వెళ్లారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో అసైన్డ్ భూముల ఆక్రమణలపై కెసిఆర్ ఏనాడూ నోరు మెదపలేదు. గత ప్రభుత్వ హయాంలో అన్నీ ఆక్రమణలే. రైతులను బెదిరించి భూములు గుంజుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. కబ్జాలు అనేకం ఉన్నాయి. అక్రమాలు అనేకం ఉన్నాయి. అందుకే రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక హైడ్రా ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఆక్రమణలను తొలగించడం, అక్రమ నిర్మాణాలను కూల్చడం వంటివి చేపట్టారు. డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోపారు. దీంతో ఒడ్డునపడ్డ చేపల్లా ఆక్రమణదారులు గిలాగిలా కొట్టుకుంటున్నారు. అందుకే రూల్ ఫర్ ఆల్ అంటోంది రేవంత్ సర్కార్. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించమని తేల్చి చెబుతోంది. అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తామని ప్రకటించింది. ఆ మేరకు చర్యలు తీసుకుంటుంది. అక్రమ నిర్మాణాల జాబితాను హైడ్రా అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. మాదాపూర్‌లో ఉన్న ఎన్ కన్వెన్షన్‌లో కొంతభాగం ఆక్రమించిందే. దాంతో ఆ నిర్మాణాలను అధికారులు కూల్చి వేసారు. హీరో నాగార్జున నల్ల ప్రీతమ్ రెడ్డితో కలిసి మాదాపూర్‌లో ఎన్3 ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించారు. మొత్తం 10 ఎకరాల్లో 2015లో ఎన్ కన్వెన్షన్ నిర్మాణం జరిగింది. ఇందులో 1.12 ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయి. 2 ఎకరాలు బఫర్ జోన్‌ను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. ఇదే అంశంపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. దాంతో హైడ్రా అధికారులు చర్యలు తీసుకున్నారు. చెరువు లేదంటే జలాశయంలో పూర్తిస్థాయి నిల్వ సామర్థ్య పరిధిని ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) అంటారు. వర్షాకాలంలో నీటితో నిండితే లేదంటే వరద నీటితో నిండితే ఎఫ్‌టీఎల్ నిర్ధారిస్తారు. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ఎఫ్‌టీఎల్‌ను నిర్మాణ సమయంలో నిర్ధారించారు. వర్షం లేకున్నా ఆ ప్రాంతం ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తోంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో పట్టా భూములు ఉన్నా సరే.. నీళ్లు లేని సమయంలో వ్యవసాయం చేసుకోవచ్చు. నీరు ఉంటే ఆ భూములను వదిలేయాల్సి ఉంటుంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టొద్దనే కఠిన నిబంధన ఉంది. నది పరీవాహక ప్రాంతంలోకి వరదనీరు సక్రమంగా వస్తూనే.. కలుషితం కాకుండా ఉండాలి. ప్రతి నీటి వనరును, విస్తీర్ణం ఆధారంగా బఫర్‌జోన్‌గా నిర్ధారిస్తారు. 25 హెక్టార్లు, అంతకుమించి విస్తీర్ణంలో ఉన్న చెరువు,జలాశయాలు బఫర్‌జోన్ నిర్ధారణకు 30 మీటర్లను ప్రామాణికంగా తీసుకుంటారు. జంట జలాశయాల పరిధి చుట్టూ ఎఫ్‌టీఎల్‌ను ఆనుకొని 30 మీటర్లు అంటే వంద ఫీట్లు బఫర్‌జోన్‌గా ఉంది. ఇక్కడ సాగు సంబంధిత కార్యకలాపాలు మాత్రమే చేపట్టాలి. ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణాలు చేపట్టొద్దని నిబంధనల్లో స్పష్టంగా ఉంది. నాగార్జున ఎన్ కన్వెక్షన్‌లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ రెండు ఉన్నాయి. ఆ క్రమంలోనే హైడ్రా అధికారులు చర్యలు తీసుకున్నారు. హీరో నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారు. 1.12 ఎకరాలు, బఫర్ జోన్‌లో 2 రెండు ఎకరాల భూమి ఉంది. మొత్తం 3.12 ఎకరాల భూమిని ఆక్రమించి నిర్మాణం చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడంతో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చి వేయడంతో ఇప్పుడు అంతటా హర్షాతేరకాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ చర్యలను సామాన్యులు అభినందిస్తున్నారు. హైదరాబాద్ లో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ.. హైడ్రా అధికారులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ఈ క్రమంలో మాదాపూర్‌లోని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇది అక్రమ కట్టడమని.. చెరువు స్థలంలో నిర్మించారంటూ ఫిర్యాదులు రావడంతో.. తెల్లవారుజామున.. అక్కడకి చేరుకుని... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. నామరూపాలు లేకుండా... నిర్మాణాలను నేలమట్టం చేశారు. నోటీసులను గోడకు అంటించి.. వెంటనే కూల్చివేతలు ప్రారంభించారు. నిర్మాహకులకు కూల్చివేతలను అడ్డుకునే అవకాశం కూడా ఇవ్వలేదని తెలుస్తోంది. ముందస్తుగా నోటీసులు ఇచ్చి ఉంటే.. కోర్టుకు వెళ్లే స్టే తెచ్చుకునే అవకాశం ఉండేది. కానీ.. హైడ్రా అధికారులు ముందస్తు సమాచారం లేకుండా... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. ఎన్ కన్వెన్షన్ సెంటర్..హైదరాబాద్ మాదాపూర్ సమీపంలోని తుమ్మడికుంట ప్రాంతంలో ఉంది. ఇది టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు చెందినది. 2010లో ఎన్.కన్వెన్షన్ సెంటర్ నిర్మించారు. ఈ ఎన్.కన్వెన్షన్ తుమ్మిడి చెరువును ఆనుకునే ఉంటుంది. తుమ్మిడి చెరువు స్థలాన్ని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. చెరువుకు సంబంధించిన మూడు ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించారు. ఇందులో రెండు ఎకరాలు బఫర్ జోన్ ఉండగా... మరో 1.12 ఎకరాలు ఫుల్ ట్యాంక్ లెవల్ చెరువు శిఖం కిందకు వస్తుంది. చెరువును ఎవరూ ఆక్రమించకుండా... రెండు ఎకరాలను బఫర్ జోన్‌గా పెడతారు. కానీ.. నిర్వహాకులు ఆ ప్రాంతాన్ని కూడా ఆక్రమించి ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించినట్టు తెలుస్తోంది. చెరువుగట్టుపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. కానీ... ఎన్ కన్వెన్షన్ ఏకంగా చెరువలోనే నిర్మించారు. ఈ కన్వెన్షన్ సెంటర్‌లోని డైనింగ్ హాల్ గోడ.. చెరువుకు ఆనుకునే ఉంటుంది. అంటే... చెరువుకు అడ్డుకట్టగా.. ఆ గోడ కట్టారని స్పష్టంగా తెలుస్తోంది. మొత్తంగా హైడ్రా హైదరాబాద్‌ను రక్షించే పనిలో పడింది. ఇలాంటి చర్యలను స్వాగతించాలి. నటుడు నాగార్జున కూడా స్వాగతించి ఉంటే ఆయన గౌనరవం పెరిగేది. కానీ కోర్టుకు వెళతానని ప్రకటించడం సిగ్గుచేటు. ఇలాంటి చర్యలను ఎవరు కూడా సమర్థించరని గుర్తించాలి.

# విలువల కోసం పాటు పడిన ధీరుడు బి.పి.మండల్

**ఆగస్టు 25... మండల్ జయంతి**



రామ కిష్టయ్య సంగన భట్ల

9440595494



మనస్సాక్షిని వంచింపలేక, విలువలకై పరితపించి , తాము నమ్మిన సిద్ధాంతాల నుండి దూరం కాలేక, ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమై, కుల తత్వాన్ని ఎట్టి స్థితిలో నూ ప్రదర్శింపక భారత దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని పొందిన మానవతా వాది బి.పి.మండల్ గా ప్రసిద్ధులైన బిందేశ్వర ప్రసాద్ మండల్. భారత పార్లమెంట్ సభ్యులుగా , బీహార్ ముఖ్యమంత్రిగా, వెనకబడిన తరగుతుల కమిషన్ చైర్మన్ గా, పదవి లేవైనా , లక్ష్య సిద్ధికై వాటిని తృణప్రాయంగా భావించి ఆదర్శనీయులు అయినారాయన. ధనిక జమీందారీ కుటుంబంలో జన్మించినా , వెనక బడిన వర్గా ల అభ్యున్నతికి రాజీలేని సిద్ధాంత పర పోరాటాలు చేసి, బీ సీ ల బాంధవునిగా చిర స్థాయి గా నిలిచి పోయా మండల్. 1918 ఆగస్టు 25 న బీహార్ లో ని బనారస్ లో యాదవ భూస్వామ్య కుటుంబంలో లు జన్మించి మాధేపురా జిల్లాలో ని మోరో గ్రామంలో పెరిగిన మండ ల్ మండే పురంలో ప్రాథమిక విద్యను , దర్భాంగా లో ఉన్నత విద్యను పూర్తి చేశారు. 1930లో పాట్నాలో ఇంటర్ పూర్తి చేసి, కలకత్తా ప్రసిడెన్సీ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం కోసం చేరి, అనివార్య కారణాల వల్ల చదువు వదిలి పెట్టారు. 23వ ఏట జిల్లా కౌ కౌన్సిల్ కు , 1945 – 51 మధ్య మాధేపురా లో జీతం లేకుండా స్వచ్ఛందంగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గా పని చేశారు.

జాతీయ కాంగ్రెస్లో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు . బీహార్ శాసనసభకు 1952లో ఎన్నికై, అధికార పార్టీలో ఉంటూ, బీహార్ లో ని కుర్మీలనే బీసీలపై రాజపు త్రుల దాడిని నిరసించి, తమ నియోజకవర్గంలో పామా గ్రామంలో దళితులపై, మైనారిటీలపై పోలీసుల అత్యాచారాల గురించి నన్నిం మాటాడాలని మండల్ భా వించారు. కాని అధికార పక్షంలో ఉండి మాటాడ కూడదని ని ఎం ఆదేశిస్తే, నమ్మిన విలువల కోసం పార్టీ నుండి వైదొలిగి, రామ్ మనోహర్ లోహియా , జయప్రకాశ్ నా రాయణ్ స్ఫూర్తి ద్వారా సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరి, ప్రతిపక్ష పాత్ర పోషించడానికి వెనకాడలేదు. 1967లో సోషలిసు అభ్యర్థుల ఎంపికపై ఆయన సల్పిన కృషి, ప్రచారం కారణంగా 1962లో కేవలం 7 సీట్లకే పరిమితంగా ఉన్న పార్టీకి 1967 లో 69 సీట్లు రావడం ఆయన చిత్తశుద్ధికి తార్కాణం. బీహార్ ని ప్రప్రథమ కాంగ్రెసేతర ప్రభుత్వంలో ఎంపీ అయి ఉండీ, ఆరోగ్య మంత్రిత్వ బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వంతో విభేదాల వల్ల కాంగ్రెస్ పార్టీ బయటి మద్దతు పొంది, 1968 ఫిబ్రవరి 1న ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ మద్దతు పొంది ఉన్నా, సీనియర్ కాంగ్రెస్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ ద్వారా విచారణ జరిపించడంలో వెనకాడలేదు . కమిషన్ నివేదికను బయట పెట్ట రాదనే నాటి ప్రధాని ఇందిర ఒత్తిడి తో రాజీ పడక పోవడం మూలాన అవిశ్వాసం, ఫలితంగా రాజీనామా చేయాల్సి వచ్చినా వెరవలేదు. “ఓట్లు సంపాదించడానికి కులపర విజ్ఞపులు చేసినా, ప్రభుత్వ నిర్ణయాలలో కులతత్వం సహించేది లేదని” స్పష్టం చేసిన ధీశాలి. నిష్పక్షపాతి ఆయన. 1967 మార్చి 5న సోషిత్ దళ్ (అణగారిన ప్రజల పార్టీ) స్థాపించి, 1967 నుండి 70 వరకు లోకసభ సభ్యుడిగా, 1972 లో తిరిగి ఎన్నికై, నాటి సిఎం పాండే, మిథిలా విశ్వవిద్యాలయంలో కింది సాయి ఉద్యోగం నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులానికి చెందిన వారిని నింపాలని ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1974లో శాసన సభ్యత్వానికి రాజీనామా చేసిన జయ ప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో చేరి, అవినీతి వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 1977లో జనతా పార్టీ పక్షాన లో కసభకు ఎన్నికై, 79 వరకు కొనసాగారు . ఎమర్జెన్సీ అనంతరం అధికారానికి వచ్చిన జనతా ప్రభుత్వం ఇందిరా గాంధీ పై కక్ష సాధింపును వ్యతిరేకించారు . ఇది మండల్ ఆదర్శ వ్యక్తిత్వ ఒక పార్శ్వం కాగా , సామాజిక, విద్య తదితర రంగాల్లో ఇతర వెకబడిన వరాల సమానత్వాన్ని ఆయన స్వప్న అనన్య సామాన్య కృషి మరో పార్శ్వం. సామాజిక, ఆర్థిక, విద్యా మూలాలను కనుగొని, బీ సీ కులాల వారు దేశంలో 52 శాతం ఉన్నారని, వారికి న్యాయ పరంగా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కృషి చేశారు . 1979 జనవరి 1 న నా సిరి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులతో పౌరహక్కుల కమిషన్ నియమించగా , మండల్ చైర్మన్ గా, 1980 డిసెంబర్ 31న నివేదిక అందజేశారు . అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలు ఇతర వెనక బడిన తరగతులు బిసి) అభ్యర్థులకు రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని సిఫార్సు చేశారు. రిజర్వేషన్లు 50శాతం, మించరా దనే సుప్రీం కారు ఆదేశాలను అనుసరించి, ఎస్సి, ఎస్టీ లతో కలిపి 49 శాతం ఉండేలా బికినీలకు 27శాతం రిజర్వేషన్లు ఉండాలని కమిటీ ద్వారా సిఫార్సు చేశారు. తర్వాత వచ్చిన ఇందిర ప్రభుత్వం అమలు చేయక హెూ గా దశాబ్దం తర్వాత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధాన మంత్రిత్వ పాలనలో అమలుకు నోచుకుంది. 1982 ఏప్రిల్ 13న మండల్ మరణించారు లో భారత ప్రభుత్వం ఆయన గౌరవం ఒక పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. భారతీయ రాజకీయ, సామాజిక, చారిత్రిక నిర్మాణాలు మండల్ కమిషన్ నివేదిక పాత్ర మరపురానిది, చారిత్రక మైనది.

మండల్ జయంతి సందర్భంగా వెనక బడిన వర్గాల మార్గ దర్శకులైన మండ ల్ జయంతి వేడుకలు నిర్వహిస్తూ , ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఉంది.

# బాస్కెట్ బాల్ జిల్లా జట్టులకు క్రీడా దుస్తులు పంపిణి



**జగిత్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** మహబూబ్ నగర్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొను జిల్లా జట్టులకు డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి 24 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందచేశారు. ఈ సందర్భంగా వేణు గోపాల్ రెడ్డి ని సీనియర్ క్రీడాకారులు విశ్వ ప్రసాద్, కృష్ణ ప్రసాద్, అజేయ్ బాబు, వేణు, లక్ష్మన్, శశి, అనిల్, వినయ్, మంగ, శ్రీ రామ్, సామంత్, హరీష్, మరియు కోటేశ్వర్ రావులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత హెూమియో వైద్య శిబిరానికి విశేష స్పందన



**భీమదేవరపల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** మండలంలోని ముల్కనూరు ముదిరాజ్ కాలనీలో శనివారం నిర్వహించిన ఉచిత హెూమియో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారిణి సరిత రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, మధుమేహం, రక్తపోటు, మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, అజీర్తి, కడుపులో మంట, మలబద్ధకం తదితర వాటికి పరీక్షలు చేసినట్లు వెల్లడించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఆమెతోపాటు హెూమియో సిబ్బంది రమేష్, శ్రీనివాస్, పుతిలి పాల్గొన్నారు.

# సెంట్ థామస్ స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు






**ఎల్కతుర్తి ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని శ్రీకృష్ణ అష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు పిల్లలకు శ్రీకృష్ణుని వేషాధనతో గోపికమ్మలుగా వేశాదరణ చేయించి అల్లారుముద్దుగా ఆటపాటలతో వేడుకలు జరిపారు స్కూలు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటినుండే విద్యతోపాటు సాంస్కృతిక సాంప్రదాయాలు అలవర్చుకోవాలని చిన్నప్పటినుండే నేర్పడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జ్యోతి, టీటీడీ తిరుపతి సరిత సుమలత శ్రీలత, గీత, రాధిక, జోష్ణ, స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.





ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అటవీశాఖ అధికారిగా (డీయఫ్ఓ) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రవి ప్రసాద్, ధర్మపురి యస్.ఐ. గా బాధ్యతలు స్వీకరించిన మహేష్

# జగిత్యాల పట్టణం (నూకపల్లి) శివారులో నిర్మించిన మిగిలిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు మీ సేవ ద్వారా నూతన దరఖాస్తుల స్వీకరణ



**జగిత్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా జగిత్యాల మున్సిపల్ పరిధిలో 4500 డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేసుకొని పూర్తి చేయబడినవి. గత సంవత్సరం మీసేవ ద్వారా దరఖాస్తులు స్వీకరించి వెరిఫై చేయించి అర్హులైన 80% గృహములు లబ్ధిదారులకు కేటాయించడం జరిగినది. మిగిలిన 20% గృహములు మీ సేవ ద్వారా 27.08.2024 నుండి 09.09.2024 వరకు అప్లై చేసుకొనుటకు పర్మిషన్ ఇవ్వడం జరిగినది. కావున గతంలో అప్లై చేసుకుని అర్హులు కానీ అనర్హుల అప్లికేషన్లు స్వీకరించబడవు గతంలో అప్లై చేయని వారు మహిళ లబ్దిదారులు మాత్రమే పై తేదీలలో చేసుకొనుటకు వీలుబడును రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు జగిత్యాల పట్టణమునకు ఉండి కిరాయి ఇంటిలో మరియు గుడిసెలో నివసించేవారు అప్లై చేసుకొనుటకు అర్హులు మరియు గతంలో ఇందిరమ్మ గృహంలో నిర్మించినవి అట్టి గృహములలో 2 బి హెచ్ కె లు నిర్మాణములో పోయినవారు అప్లై చేసుకోగలరు. అప్లై చేసుకున్న లబ్ధిదారులు ఈ క్రింది విధంగా తెలిపిన డాక్యుమెంట్ జిరాక్స్ కాపీలు మీ సేవ కేంద్రంలో జత చేయవలెను

1. డబల్ బెడ్ రూమ్ కొరకు అప్లికేషన్ ఫామ్ పూర్తి చేసినది, 2. రేషన్ కార్డు (జగిత్యాలకు చెందినది) జిరాక్స్ కాపీ, 3. ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ (ఆరిజ్దారురాలుది), 4. ఆధార్ కార్డు (రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల జిరాక్స్ కాపీలు), 5. ఆదాయ ధ్రువీకరణ పత్రము జిరాక్స్ కాపీ ఆర్జిదారురాలు), 6. ఓటర్ కార్డు (అప్లై చేసిన ఆర్జిదారురాలు జిరాక్స్ కాపీ), 7. బ్యాంకు ఖాతా పాస్ బుక్ (జిరాక్స్ కాపీ అప్లై చేసిన ఆర్జిదారురాలు), 8. ఆర్జిదారురాలు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అప్లికేషన్ కు జత చేయాలి. 9. వికలాంగులు అయినచో (సదరం క్యాంపు ద్వారా స్వీకరించబడిన వికలాంగుల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ జత చేయవలెను) , 10. కుటుంబ మహిళల చనిపోయిన యెడల డెత్ సర్టిఫికెట్ తో కుటుంబ సభ్యుల సర్టిఫికెట్ తహశీల్దార్ నుండి తీసుకుని భర్త అప్లై చేసుకోవాలి.పైన తెలిపిన ఒక్క డాక్యుమెంట్ జిరాక్స్ లేకున్నా మీసేవలో అప్లికేషన్ తీసుకోబడదు. ఒకవేళ ఎవరైనా మీ సేవ ద్వారా వారు డాక్యుమెంట్ లేకుండా తీసుకున్నచో వారిపై చర్యలు గైకొనబడును మహిళ పేరు పైననే అప్లికేషన్ తీసుకొనవలెను.తేదీ 27.08.2024 నుండి 09.09.2024 వరకు మాత్రమే మీసేవ ద్వారా స్వీకరించబడును ఆ తర్వాత స్వీకరించబడవు ప్రజావాణిలో అలాగే జిల్లాలో వివిధ అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు అందించిన దరఖాస్తులు పరిధిలోకి తీసుకోబడవు. మీసేవ ద్వారా అప్లై చేసిన దరఖాస్తులు మీసేవ నిర్వాహకులు వారి వద్దన జాగ్రత్తపరిచి తేదీ 10.09.2024 రోజున జగిత్యాల తాసిల్దార్ కార్యాలయంలో అందజేసి రశీదు తీసుకోగలరు ఆర్జిదారులు ఎవరు కూడా తహశీల్దార్,ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు వెళ్లవలసిన అవసరం లేదు వచ్చిన ఆర్జీలన్నియు తహశీల్దార్ వార్డుల ద్వారా విభజించిన తర్వాత జిల్లా అధికారుల బృందంతో దరఖాస్తులు పరిశీలించి వార్డు సభల అనంతరం అర్హుల జాబితా రూపొందిస్తారు. అటు పిదప లాటరీ పద్ధతిలో గృహములు అలాట్ చేయబడును. డబల్ బెడ్ రూమ్ నూకపల్లి కాలనీలో మిగిలిన మౌలిక వసతులు (నీటి వసతీ, కరెంటు వసతి, డ్రైనేజ్ సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం) 2 నెలలో పూర్తి చేయుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది మరియు లబ్ధిదారులు ఎంపిక కూడా 2 మాసములో పూర్తి చేయుటకు ఆర్ డి ఓ మరియు తహశీల్దార్ జగిత్యాల గార్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది ఏ ఒక్క ఆర్జిదారు మధ్యవర్తులను ఆశ్రయించకూడదు. ఎవరైనా ఆర్జిదారులు పరిశీలన చేయునప్పుడు అధికారులను ఇంకా ఎవరైనా మధ్యవర్తులను ఆశ్రయించినట్లు మరియు తప్పు చేసినట్టు తెలిసిన ఎడల ఆర్జిదారులు మరియు అధికారులను ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని కలెక్టర్ సత్యప్రసాద్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** జనగామ జిల్లాలోని రఘునాథపల్లి, నిడిగొండ పరిధిలో గల సర్వే నంబర్ ల ఆధారంగా స్థలాల రెగ్యులరైజేషన్ ను ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు భూములు, ప్రధాన రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం) యాప్ ద్వారా స్థలాల దరఖాస్తుల వివరాలను యాప్ లో నమోదు చేస్తూ కలెక్టర్ కు వివరించారు. రెగ్యులరైజేషన్ కోసం యాప్ లో ఉన్న ఒక్కొక్క ఎంపికలను కలెక్టర్ క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ విషయంలో రెవెన్యూ, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. అనంతరం స్థానిక (రఘునాథపల్లి) మండలంలోని ఖిలాషాపూర్ గ్రామ పరిధిలో ఉన్న కేజీబీవీ పాఠశాలను సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి, వంట గదిలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు మంచి శుచిరుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. అలాగే స్టోర్ రూంలో నిల్వ ఉన్న పప్పు, బియ్యం, గుడ్లు, తదితర వాటిని తనిఖీ చేసి, ఎక్కువ కాలం నిల్వ ఉంచిన, పురుగు పట్టిన, తేదీ అయిపోయిన సరకులను ఉపయోగించరాదని, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ క్రమంలో పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా తీర్చిదిద్దిన మౌలిక వసతులను పరిశీలించారు. అదే విధంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని మరింతగా పెంచాలని సంబంధిత ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాలను ఆరా తీశారు. విద్యార్థులు ప్రతిరోజూ బడికి రావాలని, పాఠాలను శ్రద్ధగా విని, నేర్చుకోవాలని సూచించారు. మంచిగా చదువుకుంటేనే భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు.

కలెక్టర్ వెంట తహసీల్దార్ యుగంధర్, ఎంపిడిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గార్డియన్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు అలరించిన కృష్ణుడు, గోపికల వేశాధారణలు





## కృష్ణుడి భక్తుడు గట్టు రాజు ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం ఏర్పాటు



**జమ్మికుంట ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** సోమవారం రానున్న కృష్ణాష్టమిని పురస్కరించుకొని ముందస్తుగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గల సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గార్డియన్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలకు పిల్లలందరూ కృష్ణుడు, గోపికల వేషధారణతో అలరించారు, చిన్నారుల ఆటపాటలతో పాఠశాల మొత్తం సందడి నెలకొంది. దీనిలో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి పిల్లల చేత ఉట్టి కొట్టించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ పిల్లలందరికీ చిన్నతనం నుండే సంస్కృతీ సాంప్రదాయాలను అలవార్చి ప్రజలంతా సమానమనే భావనను కల్పించినట్లయితే దేశంలో ఎటువంటి మతపరమైనటువంటి అల్లర్లు జరగవు అని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు హాజరైన 200 మంది విద్యార్థులకు కృష్ణుడి భక్తుడు గట్టు రాజు ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## ఎస్.ఆర్.కె. లీడ్ స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## ఎస్.ఆర్.కె. లీడ్ స్కూల్ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి

**భీమదేవరపల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** శావతారాలలో శ్రీకృష్ణున్ని జగత్ ధర్మ రక్షకుడిగా కొలుస్తారని ఎస్.ఆర్.కె. లీడ్ స్కూల్ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి లీడ్ స్కూల్ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి అన్నారు. ముల్కనూర్ పట్టణంలోని స్థానిక ఎస్.ఆర్.కె. లీడ్ స్కూల్ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి పాఠశాలలో పండగ వాతావరణాన్ని తలపించే విధంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పండుగ సంస్కృతిని ప్రతిబింబిస్తూ శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. చిన్నపిల్లలందరూ గోపిక కృష్ణుని అలంకరణలో చూపరులను ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో చిన్నారులు చిన్ని కృష్ణులు, ముద్దులొలికించే గోపికమ్మల వేషధారణలో వచ్చి సాంస్కృతిక కార్యక్రమాలతో, ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కవిత, ఉమామహేశ్వరి, అభి, శృతి, మల్లెమారి అశ్విని, అశ్విని, భీమేశ్వరి, అస్మా, అమూల్య, రామకృష్ణ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.










ధర్మపురి యస్.ఐ. గా బాధ్యతలు చేపట్టిన గంగుల మహేష్. గతంలో ఆదిలాబాద్ జిల్లా గడిగూడ పియస్ లో పని చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చిన హైడ్రా చట్టం కోరుట్లలో అమలు పర్చాలి

## ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



**కోరుట్ల ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన హైడ్రా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానటిరింగ్ అండ్ (ప్రొటెక్షన్) ద్వారా స్పెషల్ ఫోకస్ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ చట్టాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మరియు కోరుట్లలో అమలు చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరారు. కోరుట్లలోని సి ప్రభాకర్ గ్రంథాలయంలో అధ్యక్షులు చెన్న విశ్వనాథంతో కలిసి పేట భాస్కర్ పాత్రికేయులతో మాట్లాడుతూ పట్టణంలోని తాళ్ల చెరువు, మద్దెలచెరువు ఎఫ్ టి ఎల్ భూములు, కంచెరకుంట, పితిరికుంట, కుమ్మరి కుంట,లస్మాగౌడ్ కుంట, వాగు పరివాహక ప్రాంతం బఫర్ జోన్, రోడ్లు, చెరువుల కాల్వలు, దేవాలయ, వక్ఫ్ బోర్డ్ భూములు అన్యాక్రాంతం అవుతు కబ్జాదారుల కబంధ హస్తల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నయని ఆరోపించారు. రేపటి తరానికి నేచర్ అందించిన చెరువులను, కుంటలను కాపాడలని పేరుకు పెద్దమనుషుల్లా వుంటు ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడం సరికాదని, ఇకనైనా స్వచ్ఛందగా ప్రభుత్వ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి అందించాలని కబ్జాదారులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి మంచి నిర్ణయంతో తెచ్చిన హైడ్రా చట్టం కోరుట్లలో కూడా అమలు చేయాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులను పేట భాస్కర్ కోరారు. ఈ సమావేశంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు చెన్న విశ్వనాథం, గంగపుత్ర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్యాల రాజేందర్,కార్మిక నేత సుతారి రాములు, కవి రాస భూమయ్య, జేఏసీ, అంబేద్కర్ సంఘాల నాయకులు శనిగారపు రాజేష్, జాగర్ల రాజయ్య, ఎస్ రాజయ్య, బింగి లక్ష్మీ కాంతం, అందె వంశీ, సామల్ల రాజేశం, ఎనుగందుల రాజనర్సయ్య, మరిపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యూత్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ కు జ్యోతి విద్యార్థిని టి. సంజన ఎంపిక




**జగిత్యాల ఆగస్ట్ 24 ( ప్రజామంటలు) :** ఈనెల 25, 26 తేదీల్లో మహబూబ్ నగర్లో జరిగే రాష్ట్ర స్థాయి యూత్ బాస్కెట్ బాల్ టోర్నమెంటుకి జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ మరియు అకాడమీకి చెందిన టి. సంజన 9వ తరగతి అండర్ 14 విభాగానికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు మాట్లాడుతూ.... రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని విద్యార్థిని అభినందిచారు. అదేవిధంగా జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తిని రాష్ట్రస్థాయిలో చాటాలని కొనియాడారు. ఇట్టి అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, రజితా రావు, మౌనికరావు అజితారావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హెూమ్ ఫర్ ది ఏజ్ లో పండ్ల పంపిణీ



**సికింద్రాబాద్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేపీ శ్రేణులు శనివారం న్యూ బోయిగూడ లోని హెూమ్ ఫర్ ది ఏజ్ లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా కేకు కట్ చేసి, మిఠాయిలను, పండ్లను ఆశ్రమంలోని వృద్ధులకు పంపిణీ చేశారు. బర్త్ డే పాటను పాడిన వృద్ధులు మర్రి శశిధర్ రెడ్డికి ఆశీస్సులు అందచేశారు. కార్యక్రమంలో యువ మోర్చా నాయకులు కొత్తూరు సురేశ్, రాష్ట్ర యువ మోర్చా నేత మర్రి పురూరవరెడ్డి, నాయకులు కృష్ణ, శ్రీకాంత్ చారి, దిలారి లక్ష్మీ, గుంటి సత్యనారాయణ, దయానంద్, చంద్రపాల్ రెడ్డి, కుమార్, బాబురావు, విజయ్ కుమార్, గోపి, వికాస్, అనిత, గోపి శ్రీనివాస్, నర్సింగ్ రావు, పార్శీ పరమేశ్, గంగిరెడ్డి, పాల్గొన్నారు.

## ధాన్యం రవాణాలో లారీ ఓనర్స్ కు న్యాయం చేయాలి



**కోరుట్ల ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్, వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గవర్నమెంట్ తెలంగాణ రబి అండ్ ఖరీఫ్ వడ్ల విషయం, రైస్ మిల్ యజమానులు వడ్లు, బియ్యం వాళ్ల సొంత బండ్లను దిగుమతి చేసుకుంటున్నారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ సీరియల్ నుండి బండి పంపించిన అన్లోడ్ చేయడం లేదు, వారు సొంత బండ్లలో అన్లోడ్ చేసుకుంటున్నారు. ఈ విషయంపై రైస్ మిల్ యజమానులు లారీ ఓనర్స్ అసోసియేషన్, వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులకు తగిన న్యాయం చేయగలరని లారీ ఓనర్స్ అసోసియేషన్, వ్యాన్ ఓనర్స్ సోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ అన్వర్ కోరారు.

## నిరుపేద ఆడబిడ్డల పెండ్లికి అండగా నిలుస్తున్న మాజీ సర్పంచ్-నెరేళ్ల గంగారెడ్డి



**గొల్లపల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలము శ్రీరాములపల్లె గ్రామంలోని చెందిన దాసరి జల-గంగరాజం కూతురు దాసరి రవళిక నూతన దంపతులను ఆశీర్వదించి, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని 5000 రూ. ఆర్థిక సహాయం అందించి, మరోసారి మానవత్వం చాటుకున్న తాజా మాజీ సర్పంచ్ నెరేళ్ల గంగారెడ్డి అలాగే బి ఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు సల్లూరి శోభన్ గౌడ్ 2000 గడ్డం రాజేందర్ రెడ్డి , శ్రీకోటి రఘుపతి ఆర్థిక సహాయం అందించి గొప్ప మనసు చాటుకున్నారు. మాజీ ఎంపీటీసీ బోయపోతు గంగారాజం పెళ్లికి భోజనాలకు కావలిసిన బియ్యం, వంట సామాగ్రి అందజేశారు. ముదిరాజ్ యూత్ యువకులు పెండ్లి ఖర్చులకు 5,000 యువకులను అభినందించి, నిరుపేదలను ఆదుకోవడంలో యువత ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నెరేళ్ల గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ బోయపోతు గంగరాజం,మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బోయపోతు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు. కూతురు వివాహానికి సహాయ సహాకారాలు అందించిన వారందరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు..

## జగ్గసాగర్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జోనల్ అధికారి



**మెట్ పల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** మండలంలోని జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను, జోనల్ మలేరియా అధికారి డాక్టర్ సునీల్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎంటమాలజీ నాగయ్య సందర్శించారు. ఆత్మనగర్, రామ లచ్చక్క పేట, జగ్గాసాగర్ గ్రామాలను సందర్శించి గ్రామాలలో క్షేత్ర పర్యటన చేస్తూ ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు దోమ లార్వాలను నివారించే పద్ధతులను, స్ప్రే గురించి శిక్షణ ఇస్తూ అవగాహన కల్పించారు. అదే మాదిరిగా గ్రామంలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు కాలనుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తత, ఉండేవిధంగా, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి ఎన్ శ్రీనివాస్, అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ, వైద్యాధికారి అంజిత్ రెడ్డి,సబ్ యూనిట్ ఆఫీస్ విలాయత్ బేగ్, పర్యవేక్షకులు అచ్యుతరావు, శ్రీనివాస్, రమేష్, ప్రభావతి ఆరోగ్య కార్యక్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భోలక్ పూర్ లో కన్నుల పండువగా కృష్ణాష్టమి వేడుకలు



**సికింద్రాబాద్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్ కృష్ణానగర్ లో శనివారం చిన్నారుల ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు అందరిని అలరించాయి. స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఎల్.కే.జీ, నర్సరీ, యూకేజీ చిన్నారి విద్యార్థులు కృష్ణుడి, గోపికల వేషాదారణలతో వేడుకల్లో ఆకర్షణగా నిలిచారు. కృష్ణుడి పాటలపై నృత్యాలు చేసి, ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ.... తమ స్కూల్ లో ఏడాది పొడుగునా వచ్చే ప్రతి పండుగను ఘనంగా జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతి పండుగ వేడుకల్లో సదరు పండుగ విశిష్టతను చిన్నారులకు వివరిస్తామన్నారు. దీనివలన విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే మన పండుగలు, మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. వేడుకల్లో టీచర్ల బృందం, పేరెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## ర్యాగింగ్ యాక్ట్ మోటార్ వెహికల్ యాక్ట్ పై అవగాహన



**జనగామ ఆగస్ట్ 24 ( ప్రజామంటలు):** జనగామ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శామీర్ పేట తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జనగామ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శ సి. విక్రమ్ పాల్గొన్నారు. విద్యార్థులకు సంబంధించిన చట్టాలను అవగాహన కల్పించారు. అందులో ముఖ్యంగా ర్యాగింగ్ యాక్ట్ మోటార్ వెహికల్ యాక్ట్ గురించి వివరించారు. అనంతరం స్కూలు ఆవరణను, భోజనశాలను కలియ తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ ప్రిన్సిపల్ కె. కుమారస్వామి, స్కూల్ కోఆర్డినేటర్ టి. సంధ్యారాణి విద్యార్థులు పాల్గొన్నారు.

**జగిత్యాల జిల్లాకు విచ్చేసిన హైకోర్ట్ జడ్జి తుకారాంజీ ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



## మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన స్థానిక ఎంపీడీవో





**ఎల్కతుర్తి ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** ఎల్కతుర్తి మండలంలో తెలంగాణ మోడల్ స్కూల్ తనిఖీ చేయడం జరిగింది. ఈ క్రింది అంశాలను గుర్తించి సూచనలు చేయడం జరిగింది. యం.డి.యం. ను పరిశీలించడం జరిగింది. వంట గది సరిపోనందున అదనపు గది అవసరము అవుతుంది. మంచి నీరు (ఆర్.ఓ) ప్లాంట్ ద్వారా వినియోగిస్తున్నారు. విద్యార్థులు వినియోగించు టాయిలెట్స్ పరిశుభ్రంగా వున్నాయి. కూరగాయలు /బియ్యం. నిల్వ వుంచే ప్రదేశాలు సేఫ్టీగా వున్నాయి.స్టాక్ రిజిస్టర్ మెయిన్ టేన్ చేస్తూన్నారు. విద్యార్థులు అందరు ఆరోగ్యంగా వున్నారు. ఎంపీడీవో నిర్ధారించారు. ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు తన సొంత పిల్లల్లా చూసుకోవాలని సూచించారు. అప్పుడే స్కూల్ విద్యార్థుల ఆరోగ్యం బాగుంటుందని పేర్కొన్నారు.

## పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న పౌరసరఫరాల అధికారులు



**గొల్లపల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** పౌరసరఫరాల కలెక్టర్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండలం గుంజపడుగు లో శనివారం నాయబ్ తాహసిల్దార్ పౌర సరఫరా, పౌర సరఫరాల ఇన్స్పెక్టర్ మల్యాల తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో పస్తం కనకయ్య అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిలువచేసిన 20 బస్తాలు దాదాపు 11 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీన పరుచుకున్న బియ్యాన్ని జగిత్యాల పౌరసరఫర గోదాముకు తరలించారు. అక్రమ పిడిఎస్ బియ్యం నిలువలు చేసిన పస్తం కనకయ్య పై 6 ఏ కేసులు చేసి క్రిమినల్ కేసు నమోదు చేయుటకు సిఫారసు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొందరు అక్రమ పిడిఎస్ బియ్యం రవాణా నిర్వహిస్తున్నారని వారిపై కఠిన చర్యలు ఉంటాయని అలాగే పిడిఎస్ బియ్యం కొన్న అమ్మిన ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై కేసులు నమోదు చేయబడునని తెలిపారు. ఈ తనిఖీల్లో మల్యాల పౌర సరఫరా నాయబ్ తాహసిల్దార్ బి. శ్రీనివాస్ మరియు మల్యాల పౌరసరఫరా ఇన్స్పెక్టర్ బి.ఎన్. స్వామి పాల్గొన్నారు.



**జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేసిన జగిత్యాల జిల్లా అటవీ అధికారిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డిఎఫ్ఓ ఎం. రవిప్రసాద్.వెంట ఎఫ్ఆర్ఓ పద్మ రావు ఉన్నారు.**

## సి.ఎస్.సి. హెల్త్ క్యాంప్ ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం రక్త పరీక్షల నమోనా సేకరణ



**ఎల్కతుర్తి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి గ్రామంలో గత పది రోజుల క్రితం అనారోగ్య స్థితిలో ఉన్న నిరుపేదల రక్త శాంపిల్ తీసుకెళ్లి పరీక్షలు చేసి ఆగస్టు 24 తేదీన తిరిగి వారి రిపోర్ట్స్ అందజేయడం జరిగినది ఆగస్టు 24 నాడు రిపోర్ట్స్తీసుకొని వారు ఎల్కాతుర్తి గ్రామపంచాయతీ ఆఫీసులో భద్రపరచడం జరుగుతుంది. వీలైనప్పుడు మిగతావారు వచ్చి వారి వారి రిపోర్టులను తీసుకోగలరు అని తెలియజేసినరు డిఎం ఇల్లందుల రవితేజ తప్పనిసరిగా రిపోర్ట్స్ తీసుకున్న తర్వాత ఏమైనా ఇబ్బందులు ఉంటే మేము ఇచ్చిన రిపోర్ట్స్ మీద అడ్రస్ హాస్పిటల్ పేరు ఫోన్ నెంబరు అన్ని అందుబాటులో ఉంటాయి. కావున గ్రామ ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరుచున్నాము. నమూనా పత్రాలు ప్రచురించిన వారు టి. సుస్మిత అందరికీ మేము అందుబాటులో ఉంటామని ప్రజల కోసమే మా సంస్థ ఏర్పడ్డదని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కనుల పండువగా బి.ఎస్.రాముల 75 వ జన్మదినోత్సవం

**-25 ఏళ్ల తెలంగాణ సాహిత్యంపై విశేష చర్చ**

**-25 కొత్త పుస్తకాలు ఆవిష్కరణ**





హైదరాబాద్, ఆగస్ట్ 24 (ప్రజామంటలు) : సామాజిక న్యాయమే రచయిత బి. ఎస్. రాములు లక్ష్యం అని, తన రచనలతో ఉపన్యాసాలతో జీవన నైపుణ్య కార్యశాలలు నిర్వహించిన తాత్వికవేత్త అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ ముఖ్య కార్యదర్శి, కవి డా. ఎ. విద్యాసాగర్ అభినందించారు. జన చైతన్య మార్గాన్వేషకుడు బి. ఎస్. రాములు గొప్ప సృజనశీలి అని కవితాత్మకంగా ఆయన కొనియాడారు. శుక్రవారం రవీంద్రభారతిలో విశాల సాహిత్య అకాడమీ, సామాజిక తాత్విక విశ్వ విద్యాలయం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రచయిత, తెలంగాణ బిసి కమిషన్ తొలి చైర్మన్ బి. ఎస్. రాములు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అమృతోత్సవ వేడుకల సందర్భంగా పాతికేళ్ల తెలంగాణ సాహిత్యంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ అమానవీయ అసమానతల సమాజంలో ప్రేమను జ్ఞానాన్ని పెంపొందించడానికి విశేషంగా కృషి చేస్తున్న బి. ఎస్. రాములు ధన్యజీవి అని, పాత బాటపై తనదైన కొత్త రాళ్ళు పాతిన గొప్ప తాత్వికవేత్త అని అభినందించారు. సభాధ్యక్షత వహించిన గద్దర్ అవార్డుల కమిటీ చైర్మన్, దర్శకుడు బి. నర్సింగరావు మాట్లాడుతూ బి. ఎస్. రాములు ఉద్యమ ప్రవాహం అని అభివర్ణించారు. తెలంగాణ సాహిత్య సామాజిక రాజకీయ తాత్విక రంగాల్లో అద్భుత ముద్ర వేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని, తన అమృతోత్సవ వేడుకల్లో తెలంగాణ సాహిత్యం గురించి చర్చ ఏర్పాటు చేయడం స్ఫూర్తిదాయకం అన్నారు. తాత్విక వాదాన్ని అట్టడుగు వర్గాల స్థాయి నుంచి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో గతి తాత్విక భౌతిక వాదం వ్యాప్తి కోసం విశేష కృషి చేశారని ప్రశంసించారు. చివరగా రచయిత బి. ఎస్. రాములు స్పందిస్తూ తెలంగాణ రచయితలు గుర్తింపు పరంగా వివక్షకు గురవుతున్నారనే ఉద్దేశ్యంతో విశాల సాహితీ పురస్కారాలు ఏర్పాటు చేసి గత పాతికేళ్లుగా ఎంతోమందిని సత్కరించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో తన లక్ష్యం నెరవేరిందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆధిపత్య వర్ణ సిద్ధాంతంతో సమాజం పాడై పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాడికల్ పౌర హక్కుల కళాకారుల సంఘంలో పని చేశానని, గతి తార్కిక సిద్ధాంతాన్ని కమ్యూనిస్టులు తీసుకోకపోవడం వల్లనే దేశం నష్టపోయిందని బి. ఎస్. రాములు అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీల్లో సభ్యత్వం ఆపడమే తన ముందున్న లక్ష్యం అని చెప్పారు. ప్రజా స్రవంతిలో జీవిస్తూ సమసమాజం కోసం కృషి చేయాలని, ప్రభుత్వంలో చేరి అధికారంలో వాటా తీసుకోవడంలో తప్పు లేదని, భావజాలం ఎలా ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధులుగా పోటీ చేసి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని నక్సల్కైట్లకు హితవు పలికారు. సిద్ధాంతాలు ఎలా వున్నా జీవితం మానవత్వం ప్రాధమిక హక్కులు ప్రధానంగా ఇక నుంచి దక్కన్ రచయితల వేదిక గా కృషి చేయనున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా పెద్దఎత్తున కవులు, రచయితలు, అధ్యాపకులు పాల్గొని బి. ఎస్. రాములును ఘనంగా సత్కరించారు. 25 ఏళ్ల తెలంగాణ కథ, వచన కవిత, నవల, తెలంగాణ పాట, చరిత్ర, సాహిత్య విమర్శ, బహుజన సాహిత్యం, బాల సాహిత్యం, మహిళా సాహిత్యం, సంపాదకుల భూమిక, ఉద్యమ సాహిత్యం, ఆస్తిత్వ వాదం తదితర అంశాలపై సదస్సు నిర్వహించారు. బి. ఎస్. రాములు తన రచనలపై కీలకోపన్యాసం చేశారు. ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, అందెశ్రీ, డా. కంచ ఐలయ్య, డా. కాలువ మల్లయ్య, పాశం యాదగిరి, డా. ప్రభంజన్ యాదవ్, డా. యాకుబ్, డా. పత్తిపాక మోహన్, అన్నవరం దేవేందర్, డా. కోయి



కోటేశ్వరరావు, పసునూరి రవీందర్, జనగాం శంకర్, అల్లం నారాయణ, ఘంటా చక్రపాణి, డా. ఎస్వి సత్యనారాయణ, అనిశెట్టి రజిత, జూపాక సుభద్ర, బైస దేవదాస్ తదితరులు పాల్గొని వివిధ అంశాలపై పత్ర సమర్పణ చేశారు. నిర్వాహక కమిటీ అధ్యక్షులు బి. నర్సింగరావు, కన్వీనర్లు డా. సదాశివ్ కర్రె, జ్వలిత, జాజుల గౌరి సమన్వయం చేసి పర్యవేక్షించారు. వివిధ రచయితలకు చెందిన 25 పుస్తకాలను ఆవిష్కరించారు. తెలంగాణ లోని అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కవులు, రచయితలు హాజరయ్యారు. జ్ఞానాన్ని పంచడంలో భాగంగా ఒక్కొక్కరికి పది పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ పాల్గొన్నారు.

# రేపు కొరివి కృష్ణస్వామి 131వ జయంతి



సికింద్రాబాద్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు) : హైదరాబాద్ సిటీ మొదటి మేయర్, పత్రికా సంపాదకులు, విద్యావేత్త, దివంగత కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 131 జయంతిని ఈనెల 26న సికింద్రాబాద్ న్యూ బోయగూడా ముదిరాజ్ భవన్ లో నిర్వహించనున్నారు. ముఖ్య అతిథి గా ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ హాజరు కానున్నారు. ముదిరాజ్ సోదరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ముదిరాజ్ సంఘ నాయకులు డి. సదానంద్ ముదిరాజ్, పొట్లకాయల వెంకటేశ్వర్, దివాకర్, ఆంజనేయులు, నీలం శ్రీనివాస్, మోహన్, లక్ష్మీనారాయణ ముదిరాజ్, మహిళ అధ్యక్షురాలు శారద, మాలతి కోరారు.

# సెయింట్ మేరిస్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



జనగామ ఆగస్ట్ 24 (ప్రజామంటలు) : జనగామ జిల్లా కేంద్రంలోని హైదారాబాద్ రోడ్ లో గల సెయింట్ మేరిస్ పాఠశాలలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారుల గోపికల, కృష్ణుని వేషధారణలు చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆద్యంతం అలరించాయి. ఈ సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక భావంతో నెలకొంది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జైమోన్ థామస్ పి.ఆర్.ఓ. రంగరాజు ప్రసాద్, ప్రమీల, రాజిరెడ్డి, నర్మద ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోరుట్ల శ్రీ నారాయణ స్కూల్ లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



కోరుట్ల ఆగస్ట్ 24 (ప్రజామంటలు) : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ నారాయణ స్కూల్ లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ శ్రీమతి జ్యోతిర్మయి తెలిపారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు చిన్ని కృష్ణులు గోపికల వేషధారణలతో విద్యార్థులు నృత్యాలు చేస్తూ అలరించారు. చిన్ని కృష్ణుని వేషధారణలో ఉన్న విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉట్టి కొట్టడంలో పోటీపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జ్యోతిర్మయి మాట్లాడుతూ.... మన సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు నేర్పించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సూక్త సంపుటి యాగం



జగిత్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు) : స్థానిక బై పాస్ రోడ్డు లోని, శ్రీ అష్టలక్ష్మీ సహిత శ్రీలక్ష్మీ నారాయణ దేవాలయములో శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా, అమ్మవారికి అత్యంత ప్రీతి పాత్రమైన శ్రావణ మాసంలో శ్రీ సూక్త సంపుటికరణ యాగం, శ్రీ మాన్ నంబి చిన్న స్వామి వారిచే ఆదివారం ఉదయం 9 గంటలకు లోక కళ్యానార్థం జరుపడానికి ఆలయ నిర్వాహకులు డా శశి కుమార్ అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు అని సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, కోరారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య సేవలు మరువలేనివి

జనగామ ఆగస్ట్ 24 (ప్రజామంటలు): పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య సమాచార శాఖ కు అందించిన సేవలు మరువలేనివని జిల్లా పౌరసంబంధాల అధికారి కలవల శ్రీనివాసరావు అన్నారు.నివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య దంపతులకు స్వాగతం పలికి జిల్లా పౌరసంబంధాల శాఖ, కార్యాలయంకు అతిథి మర్యాదలతో స్వాగతించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. డి.పి.ఆర్.ఓ. వారి సేవలను కొనియాడారు. రవాణా సౌకర్యాలు సరిగాలేని రోజుల్లోనే మారుమూల ప్రాంతాల్లో తమ చిందు యక్షగానం కళారూపాలతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువగా తీసుకెళ్లడం, అర్థమయ్యే రీతిలో వివరించడం, అవగాహన కల్పించి చైతన్య వంతులను చేయడంలో సమ్మయ్య పాత్ర ఎనలేనిదని, వారికి అవార్డ్ ఇవ్వడం శాఖకు గుర్తింపు ను ఇచినట్లయ్యిందన్నారు. అలాగే వారి కళారూపం చిందు యక్షగానం కు ఆదరణ కూడా లభించిందని, సమ్మయ్య ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. అటువంటి గొప్ప వ్యక్తులను సన్మానించుకోవడం తమ శాఖ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ సిబ్బంది సంపత్, రేణుక, లక్ష్మీనారాయణ, కొమరమ్మ, నరేష్, దివ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# స్థల వివాదంపై గొడవ, దంపతులపై దాడి దాడి చేసిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు

భీమదేవరపల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు): మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో మెరుగు రాజయ్య, మెరుగు శోభ వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. తమ పాడి పశువులను వీరి భూమి పక్కనే ఉన్న స్థలంలో పశువుల పాక ఏర్పాటు చేసుకుని వాడుకుంటున్నారు. ఆ భూమిని మీరు వాడుకోవద్దని అదే గ్రామానికి చెందిన బరిగె మీనయ్య అతని భార్య స్వరూప, కొడుకు విజయ్ అభ్యంతరం తెలిపారు. ఇది ప్రభుత్వ స్థలమని మేము వాడుకుంటే మీకు అభ్యంతరం ఎందుకని రాజయ్య దంపతులు అడిగారు. సదరు భూమి మాకు కావాలని తిడుతూ శుక్రవారం రాజయ్య అతని భార్య శోభను కొట్టారని వాపోయారు. కాగా బాధితుడు మెరుగు రాజయ్య దంపతులు అదే రోజు సాయంత్రం ములుకనూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తన వ్యవసాయ భూమి పక్కనే ఉన్న కొంత ప్రభుత్వ భూమిని సుమారు 20 ఏండ్లుగా వాడుకుంటున్నానని, పశువుల పాక, గడ్డివాము, కల్లం బండ ఏర్పాటు చేసుకున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు భూమికి సంబంధంలేని వ్యక్తి బరిగె మీనయ్య, ఈ ప్రభుత్వ భూమి తమదని మీకు ఈ భూమితో సంబంధం లేదని మెరుగు రాజయ్య దంపతులపై దాడి చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థల వివాదంపై శనివారం భీమదేవరపల్లి తహాసిల్దార్ ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లినట్లు బాధితులు తెలిపారు. సోమవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్ లను పంపించి విచారణ చేపడతామని తెలిపారు.



# బి.ఎస్. రాములు రాష్ట్ర స్థాయి సాహితీ పురస్కార్ అందుకున్న జనగామ శంకర్



జనగామ ఆగష్టు 24 (ప్రజామంటలు): ప్రముఖ కవి, కథ నవల రచయిత విమర్శకులు, సామాజిక తత్వవేత్త బీసీ కమిషన్ తొలి చైర్మన్ బిఎస్ రాములు 75 ఏండ్ల జన్మదిన అమృత మహోత్సవాలలో జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం కొత్తపల్లి చెందిన రచయిత గాయకులు, తెలంగాణ సాంస్కృతిక సారధి జనగామ శంకర్ కు సన్మానం చేశారు. కళా సాహిత్య సాంస్కృతిక రంగాలకు చేస్తున్న సేవల గాను రాష్ట్రస్థాయి బిఎస్ రాములు సాహితి పురస్కార్ అవార్డును ప్రముఖ కవి సుప్రసిద్ధ సాహితీవేత్త బహుముఖ ప్రజ్ఞాశీలి బి.ఎస్. రాములు చేతుల మీదుగా బిఎస్ రాములు రాష్ట్రస్థాయి సాహితీ పురస్కార్ అవార్డును అందుకున్నారు.

# ఎల్కతుర్తి టిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి జంపాల శివకృష్ణ పెండ్లి హాజరైన మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు

ఎల్కతుర్తి ఆగస్ట్ 24 (ప్రజామంటలు): ఎల్కతుర్తి గ్రామంలో టీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి జంపాల శివకృష్ణ పెళ్లికి హాజరైన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వడితల సతీష్ కుమార్ హాజరు అయినారు ఈ కార్యక్రమంలో వడితల యువసేన అధ్యక్షుడు చిట్టి గౌడ్ మాజీ ఎంపీటీసీ కడారి రాజు సీనియర్ నాయకులు గొల్లె మహేందర్ సింగల్ విండో చైర్మన్ రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ శేషగిరి వినయ్ గౌడ్ సాయి జంపాల రజనీకాంత్ జంపాల శివ సన్నీ నరేందర్ బబ్లు మణికంఠ ప్రశాంత్



# విశ్వంభర సాహిత్య సంస్థ విజేతలు

జనగామ ఆగస్ట్ 24 (ప్రజామంటలు) : విశ్వంభర సాహిత్య సంస్థ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని కవితా పోటీలు అంతర్జాలంలో నిర్వహించినట్లు విశ్వంభర సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రేణుకుంట్ల మురళి తెలిపారు. వివిధ జిల్లాల నుండి సిద్దిపేట, వరంగల్,జనగామ కవులు, రచయిత లు రాసి పంపగా వాటి నుండి ఉత్తమ కవితలను ఎంపిక చేశారు.వాటిలో ప్రథమ విజేతగా అంకాల సోమయ్య నగదు బహుమతిగా 516 రూపాయలు,ద్వితీయ విజేతలు గా వారణాసి అంజనీ శర్మ 216 రూపాయలు, దుర్గమ్ భైతి 216 రూపాయలు, తృతీయ విజేతలు గా మాన్యపు భుజేందర్ 116 రూపాయలు, దేవులపల్లి రమేష్ 116 రూపాయలు, మామిండ్ల అంజయ్య 116 రూపాయలు నగదు బహుమతులు గెలుపొందిన వారికి ఇవ్వడం జరిగిందని మురళి తెలియచేసారు. న్యాయనిర్ణేతలుగా డాక్టర్ కాసర్ల రంగారావు, డాక్టర్ పోరెడ్డి రంగన్న వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించుటకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని విశ్వంభర సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి రేణుకుంట్ల రేఖ తెలిపారు. ఇలాంటి సాహిత్య సేవా కార్యక్రమాలు మరిన్ని చేపడతామని నిర్వాహకులు తెలిపారు. సాహిత్య అభిమానులు, కవులు, రచయితలు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు.

# అంగన్వాడీ కేంద్రాల పునర్నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

జనగామ ఆగస్ట్ 24 (ప్రజామంటలు): జనగామ జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి, ఫతేషాపూర్ గ్రామ పంచాయతీల పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ.... అంగన్వాడీ కేంద్రాల పునర్నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని, కేంద్రంలోని కిచెన్ ఏరియా, ఫ్లోరింగ్, గోడలపై బొమ్మల పెయింటింగ్, ప్రహరీ గోడ, తాగునీరు, టాయిలెట్స్ తదితరాల వంటి పనులను వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసి, బాల్య దశలోనే చిన్నారులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా, ఒత్తిడి లేని విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ అంగన్వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ వెంట డీడబ్ల్యూఓ జయంతి, పీఆర్ ఏఈ శ్రీనివాస రావు, సీడీపీఓ ఫ్లోరెన్స్, ఐసీడీఎస్ సూపర్వైజర్ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నిరోధన, చేదనే లక్ష్యంగా పనిచేయాలి డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలి.





## సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**పెగడపెల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** పెగడపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం ఆకస్మికంగా పేగడపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు పెరిగిపోయాయి వాటిపైన ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గంజాయి నివారణపై ప్రత్యేక దృష్టి సారించి సరఫరా, వినియోగంపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్పీ వెంట మల్యాల సీఐ రవి, ఎస్ఐ రవికిరణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ బిసి యువజన సంగం జిల్లా ఉపాధ్యక్షుడిగా మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఎన్నిక

**ఎల్కతుర్తి ఆగస్ట్ 24 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ను, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు శ్రీకాంత్ యాదవ్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు బట్టి శ్యామ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.... తన నియామకానికి సహకరించి నాకు ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు నాయిని సరస్వతి, జగ్గీ రాజ్ కుమార్, చిరంజీవి లకు సహకరించిన యువజన నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.



## తిరుమలాపుర్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**కొడిమ్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండలం లోని తిరుమాలాపూర్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణుడు, గోపికలు వేషధారణ తో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. నృత్యాలు చేసారు. ఎంతో ఆసక్తి తో ఉట్టి కొట్టే కార్యక్రమం ను తల్లి దండ్రులు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. జ్యోస్న దేవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరాజం,ఉపాధ్యాయులు ఐలయ్య, నాగరాజు, స్వాతి, ఏనుగు ఆదిరెడ్డి, పహీం, బాల రాజు, శంకర్, తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విజ్ డమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు







**కొడిమ్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్, శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు గోపిక మరియు శ్రీకృష్ణ వేషధారణలతో వచ్చి ఉట్లు కొట్టి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలు వచ్చిన ఆహుతులను చాలా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు





**హుజూరాబాద్ ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు కృష్ణ, గోపిక వేషధారణలో పాఠశాలకు వచ్చి సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకుంటామని, కృష్ణుడి పుట్టినరోజు కావున చాలా మంచి రోజు అని తెలియజేశారు. తదనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో గోపిక, కృష్ణ వేషధారణలోని పిల్లలు నృత్యాలు చేశారు. ఆ తర్వాత ఏర్పాటుచేసిన ఫ్యాషన్ షో కార్యక్రమంలో విద్యార్థులు, టీచర్లు, పాఠశాల తల్లిదండ్రులు పాల్గొని సందడి చేశారు. ఆ తర్వాత ఏర్పాటుచేసిన ఉట్టి కార్యక్రమం అందరిని ఆనందింపజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లిటిల్ జీనియస్ హైస్కూల్ లో ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**కోరుట్ల ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో లిటిల్ జీనియస్ హైస్కూల్ లో ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. పిల్లలు బాలకృష్ణుడి వేషాధారణలతో, గోపికల వేషాధారణలతో ముస్తాబై వచ్చి కార్యక్రమంలో ఆకర్షణగా నిలిచారు. ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రారంభోపన్యాసంలో మహదేవ్ మాట్లాడుతూ.... శ్రీకృష్ణుడు మానవుడిగా జన్మమెత్తి చదువుకుంటూ ఆటలాడాడు. అందరితో చక్కగా కలిసిపోతూ మంచిపనులు చేసి అందరికీ నచ్చేలా అందరూ మెచ్చేలా ఆదర్శ ప్రాయంగా నిలిచాడని, పిల్లలైన మీరూ మంచి పనులు చేయాలని ఆదర్శప్రాయంగా నిలవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ కలకుంట్ల రాధాకృష్ణ, ప్రైమరీ ప్రిన్సిపాల్ కొత్త వినోద, ప్రి-ప్రైమరీ ప్రిన్సిపాల్ శ్రీమతి కటుకం సంధ్యారాణి, పాఠశాల డైరెక్టర్లు కొత్తరాజు, బండి లావణ్య, కలకుంట్ల జ్యోతి, చీఫ్ అడ్వైసర్ కటుకం శంకర్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రూప ప్రమీల, గౌతమ్, రాజేష్, సోహేల్, ఇబ్రహీం, మహేష్, నర్సయ్య, వసంత్ తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో " అక్షర భారతి కాన్వెంట్ స్కూల్" లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు, ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు.

## పావని కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి పరీక్షలు




**జగిత్యాల ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 10 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో పాల్గొనీ రోగులకు ఉచిత మందులు, కంటి అద్దాలు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించింది అని ప్రజలకు మెరుగైన విద్య, వైద్య, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలో ఎక్కువ మంది అందులు,చూపు సమస్య ఉన్న వాళ్ళు మన దేశంలో అధికంగా ఉన్నారని అన్నారు. కన్ను చాలా సున్నితమైనది అని, జాగ్రత్తగా వైద్యులు సూచించిన విధంగా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. విజయ్, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భర్త కోసం గత 15 రోజులుగా ఇంటి ముందు న్యాయపోరాటం పరారీలో రంజిత్ ఫ్యామిలీ

### ఆంధ్ర అమ్మాయిని మోసం చేసిన తెలంగాణ యువకుడు




**భీమదేవరపల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రికి చెందిన చిడిపి చంద్రకళ అనే యువతిని ప్రేమ, పెళ్లి పేరుతో మోసం చేసిన బొల్లంపల్లి రంజిత్ గత 15 రోజులుగా మొహం చాటేస్తున్నాడు. ఇంటి ముందు న్యాయపోరాటం చేస్తున్న చంద్రకళ సంఘటనపై నాలుగు రోజుల క్రితమే ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. పోలీసులకు సైతం దొరకకుండా రంజిత్ అతని తల్లిదండ్రులు, అన్న, అక్కలు తప్పించుకుని తిరుగుచున్నారు. న్యాయపోరాటంలో 15వ రోజు సందర్భంగా దళిత సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళ సంఘాలు చంద్రకళకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డ్యాగుల సారయ్య, మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, బొల్లంపల్లి కొమురయ్య, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, బీసీ నాయకులు డాక్టర్ తిరుపతి, మాడుగుల అశోక్, అంబాల చక్రపాణి, పచ్చునూరి కర్ణాకర్, కందే చిరంజీవి, మాడుగుల పోచయ్య, మాడుగుల రాజు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పాప ఆరోగ్యం బాగా లేక అప్పులు మనస్థాపం చెంది ఉరి వేసుకొని ఆత్మహత్య



**గొల్లపల్లి ఆగస్ట్ 24 (ప్రజామంటలు) :** గొల్లపల్లి మండలంలోని వెలుగుమట్ల గ్రామానికి చెందిన పొన్నం వెంకటేష్, 28 సం. వృత్తి: వ్యవసాయము మరియు ఆటో డ్రైవర్, రెండు సంవత్సరాల క్రితం తుంగూరు కు చెందిన సాహితి తో వివాహం జరగగా, వీరికి రెండు నెలల క్రితం, పూర్తిగా నెలలు నిండని కూతురు జన్మించగా అట్టి పాపను ఆస్పత్రి లో ఐ.సి.యు. లో ఉంచగా సుమారు నాలుగు లక్షల రూపాయలు ఖర్చు అయినప్పటికీ పాప ఆరోగ్యం బాగా లేక అప్పులు ఎక్కువ కావడంతో మనస్థాపం చెంది శుక్రవారం రాత్రి 10:30 సమయంలో ఇంట్లో దూలంకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి పొన్నం రంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిహెచ్ సతీష్ తెలిపారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com